Reg. No. 1118. 315717 వివిధ పత్రికలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD

Vol. 29. Andhra Patrika Madras, Wednesday, 24-3-43 No. 311

చర్చిలు ప్రధాని హ్రస్వదృష్టి

రోటరీక్లబ్బులో శ్రీ శ్రీనివాస శాస్త్రిగారి ప్రసంగం

మదరాసు, మార్చి 24:—

నిన్నరాత్రి మదరాసు రోటరీక్లబ్బు వందు సమయమున కెథలిక్ ఆకరబిలు సి. యస్. శ్రీనివాసశాస్త్రిగారు ఉపన్యసిస్తూ ప్రపంచములో గల అధినివేశాలన్నీ అన్ని దేశాలకు చెందునట్లుగా నుండినచో ప్రపంచ ములో సుస్థిరమైనశాంతి ఏర్పడగలదని చెప్పిరి. కాని సంకుచితమైన జాతీయాభిమానమువల్ల యితర దేశాలపట్ల సహనభావము లేకపోవుచున్నది. బ్రిటిషు సామ్రాజ్యమును తగ్గించుకోవలెనుమాటను కూడా బ్రిటిషు ప్రధాని చెవిలో వేసుకోటానికి కూడా యిచ్చగించుటలేదు. బ్రిటిషువారు విరమించే అధినివేశ విధానము భారతదేశము నకు సమ్మతముకాదు.

భవిష్యత్కాలమున ప్రపంచ శాంతిని ఎవరు కాపాడగలరనే విషయమై శాస్త్రిగారు ప్రసంగమొనరిరి. హెచ్. సి. పాండ్యగారు సభ కధ్యక్షత వహించిరి.

అట్లాంటికు ఛార్టరు

శాస్త్రిగారు తన ప్రసంగంలో యింకా యీలాగు చెప్పిరి. యుద్ధానంతర ప్రపంచ వ్యవస్థకూర్చి రాజకీయ వేత్తలు ప్రభుత్వాధి పెద్దలు అనేకభావాలు తెలిపియున్నారు ప్రపంచమున అందరికి భావస్వాతంత్ర్యము వాక్స్వాతంత్ర్యము భయము కొరతలేకుండే స్వాతంత్ర్యాలు యుండునట్లు చేయవలని రూజువెల్టు అధ్యక్షుడు తన ఆశయమును తెలిపియున్నాడు. కాని ప్రతి దేశానికి సంకుచిత జాతీయభావ ముండేంతవరకు యిట్టి ఆశయం బాటకమగును.

ప్రపంచములో రెండు గొప్ప ప్రభుత్వాలు యింకా పలు ప్రభుత్వాలు అట్లాంటికు ఛార్టరు ఒప్పుకొనియున్నవి. ఈ ఛార్టరు భారతదేశానికి వర్తించునని బ్రిటిషు ప్రధానియే తెలిపియున్నాడు భారతీయ రాజకీయవాదు లెంత మొరపెట్టినను యీ ఛార్టరుకు సంతకం చేసిన యితర దేశాలు నిష్కర్షగా యే అభిప్రాయము తెలుపుటలేదు.

ప్రపంచశాంతికి కొత్తవిధానం

ప్రపంచములో సుస్థిరమైన శాంతియుండుటకు ప్రపంచజాతులు ఒండొరుల పై యుద్ధం చేయుటకు వీలులేకుండా చేయవలెను. అన్నిజాతులు అస్త్రసన్యాసం చేయవలెను. ప్రపంచశాంతికి భంగం కలిగించగల ఏజాతినైనను అట్టి ఉద్దేశ్యముతో ఒకటిగా చేరే కొన్ని దేశాల కూటమినిగాని అణచుటకు ఒక బలీయమైన అంతర్జాతీయ సంస్థ యుండవలెను. ఈ అంతర్జాతీయ సంస్థ ప్రపంచశాంతికి భంగం కలుగకుండా చూడవలెను. అంతర్జాతీయ వివాదాలు కూడా యీసంస్థయే పరిష్కరించవలెను.

సామ్రాజ్యతత్వం నశించవలెను

ఈకార్యములన్నిటికి ముఖ్యముగా సామ్రాజ్యతత్వం నశించవలెను. అన్ని అధినివేశాలు సమానముగా అన్ని దేశాలకు చెందునట్టివిగానుండి అందరికి ఉపయోగపడవలెను.

ఇండియాలో యిప్పుడు స్వాతంత్ర్యేచ్ఛ చాలా అధికమైనది. కాని బ్రిటిషు రాయబారి గావచ్చిన క్రిప్సు సంభాషణలు ధన్యమై భారత రాజకీయ వేత్తలకోర్కెలు నిరాకరింపబడుటవల్ల ఇండియాపట్ల బ్రిటిషువారి వైఖరి మారకుండా యథాప్రకారముగా నున్నదని విదితమగుచున్నది. ఇండియాకు స్వాతంత్ర్యము యివ్వాలని నిజముగా బ్రిటిషువారికి యుంటే ఎందుకు ఇండియాను ఒక అధినివేశముగా ఏల ప్రకటించరాదు? అట్లు ప్రకటించినయెడల భారతీయులను మిత్రశక్తులుగా నెంచినట్లగును. దానివల్ల బ్రిటను పద్భావము భారతీయులకు స్పష్టము కాగలదు.

భారతదేశములో మత విభేదాలను ప్రభుత్వము ప్రోత్సహించుటవల్ల విశేషమాని నాటిల్లియున్నది. ముస్లిములు హిందువులు కూడా ఆంగ్లజాతీయ సంఘపు పరిష్కారిణుని ఒప్పుకొని మనవలెను

రంగురిభేదాల భావను కూడా ప్రపంచ శాంతికి శత్రువనుకొంటిని. ఆ భావము కూడా పోవలెను. అప్పుడే ప్రపంచంలో శాంతి సుస్థిరముగా నుండునని శాస్త్రిగారు నుడివిరి.

వాస్వర్గుగారు వందనములు తెలిపినపిదప సభ ముగిసెను.

రాయబారులను చూడ రాజప్రతినిధి అంగీకారం

సర్పూకు వైసరాయి కార్యదరి లేఖ

అలహాబాదు, మార్చి 22:—

రాజప్రతినిధి ఆంతరంగిక కార్యదర్శి వ్రాసినవుత్తరం నిన్న సర్ తేజబహాదరు సప్రూగారికి చేరింది. దానిలో యీలాగు వుంది.

"ఈనెల 10 వ తేదీన బొంబాయిలో స్వతంత్రనాయకుల సభవారు చేసిన స్టేటు మెంటును మీరు రాజప్రతినిధికి సంపిస్తిరి. అదిగా జప్రతినిధికి చేరింది.

ఆ సభవారి ప్రతినిధులు తనతో మాట్లాడ గోరుచున్నారని మీరు రాజప్రతినిధికి వ్రాశారు. ఇందుకు రాజప్రతినిధి చాలా సంతోషించాడు. "వారు అవశ్యం వచ్చి మాట్లాడవచ్చును. గాని వారు మాట్లాడవలచిన అంశాల జాబితాను ముందుగా వారు పంపిస్తే చాలా అనుకూలంగా వుంటుంది" అని రాజప్రతినిధి మీకు వ్రాయమన్నాడు. (యు. ప్రె)

ఢిల్లీనాయకుల వూహలు

ఢిల్లీ, మార్చి 23:—

ఈ జాబితాను ముందుగా రాజప్రతినిధికి పంపడానికి నాయకుల భవారంగీకరించే వుంటారని యీవార్త ఢిల్లీలో నాయకులు కేవలం వూహమీదనే చెప్పారు. ఈ ప్రతినిధులు శీఘ్రంగానే ఢిల్లీ వస్తారని కూడా అనుకుంటున్నారు. (అ. ప్రె)

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD

భారత అసెంబ్లీ:

పీర్ పగారోకు ఉరిశిక్ష

విరామ తీర్మాన నిరాకరణము

న్యూఢిల్లీ, మార్చి 23:—

పీర్ పగారోను ఉరితీసి, భారత ప్రజలను తికమకపాటుకై పుకారోల్ప బ్రిటిషు ప్రభుత్వమువారు ప్రయత్నించుచున్నారను విషయమును చర్చింప కాంగ్రెస్ పార్టీ సభ్యుడగు పండిత శంభునయాథ్ మిశ్రాగారు, నేటి ఉదయము భారత ఎసెంబ్లీలో విరామ తీర్మానము నొకదానిని ప్రతిపాదింపగోరిరి.

దేశరక్షణశాఖ సభ్యుడగు త్రివేదీగారు ప్రతిపాదనమును ప్రతిఘటించుచు, మార్షల్ లా కోర్టువారు విధించిన శిక్షను చర్చింపమొన్నటే సభవారు అనుమతి నిరాకరించియుండిరనియు, సదరు శిక్షను సమర్థించి పీర్ పగారో ఉరితీయబడెననియు చెప్పెను.

అధ్యక్షుని ప్రశ్నలకు ప్రత్యుత్తర మొసంగుచు పీర్ పగారో మార్చి 20 తేదీ ఉదయము 8 గంటలకు ఉరితీయబడెనని త్రివేదీగారు చెప్పిరి.

ఒకరు: పీర్ పగారో ఉరితీయబడెనని తెలిసియు ప్రభుత్వమువా రాసంగతి సభవారికి తెలుపకపోయిరి.

ప్రభుత్వమువారి చర్యను కొంద రాక్షేపించిరనిచెప్పి, ప్రతిపాదనమునకు అనుకూలముగా నున్నవారిని నిలువవలసిన దని అధ్యక్షుడు కోరెను. 26 మందిలో 6 ముస్లిం లీగు పార్టీ సభ్యులు, ఏపార్టీకిని చెందనివారిద్దరు ముగ్గురు నిలుచుండిరి. 25 మంది నిలువక పోవుటచే ప్రతిపాదనమునకు అనుమతి నిరాకరింపబడెను.

రైల్వేల సలహాసంఘము

భారత ఎసెంబ్లీలో ఆమోదింపబడియుండిన రైల్వే కన్వెన్షను తీర్మానము ద్వారా ఉదయించువిషయములలో ప్రభుత్వ సభ్యులకు సలహా నొసంగ 9 సభ్యులతో కూడిన ఒక ఉపసంఘము నెన్నుకొనవలెనని యుద్ధరవాణాశాఖ సభ్యుడు సర్ ఎడ్వర్డు బెంథాల్ గారు ప్రతిపాదించిన తీర్మానమును సభవారు ఆమోదించిరి.

ఇట్టిసంఘ మత్యావసరమనియు, సంఘము విచారింపవలసిన విషయములను హెచ్చింపవలెననియు, సంఘములో యింకా కొంత మందిని చేర్చుకొనవలెననియు చాలమంది సభ్యులు చెప్పిరి.

అన్ని విషయములు చర్చించుటకు సంఘము సమర్థమై యుండుననియు, 12 మంది కంటె యెక్కువమంది యుండుచో సగి చాల పెద్దదగుననియు సర్. ఎడ్వర్డు బెంథాలుగారు చెప్పిరి. వోటులేకుండ సభవారు ప్రతిపాదనమును అంగీకరించిరి.

సివిల్ డిఫెన్సు డిపార్టుమెంటు స్థాయి సంఘము

సివిల్ డిఫెన్సు డిపార్టుమెంటు స్థాయి సంఘసభ్యుల సంఖ్యను 3 నుండి 5 కు పెంచుటకు సైమన్సుగారంగీకరించిరి. ఈఉపసంఘములో తాము పనిచేయమని ముస్లిం లీగు పార్టీవారు ప్రకటించిరి.

దేశరక్షణశాఖలో మహమ్మదీయుల ప్రాతినిధ్యము

తరువాత సప్లిమెంటరీ గ్రాంట్లపై చర్చ జరిగెను. సివిల్ డిఫెన్సు డిపార్టుమెంటులో మహమ్మదీయుల ప్రాతినిధ్యవిషయమై చర్చించుటకు మౌల్వీ అబ్దుల్ గనీగారు ప్రతిపాదించిన కోత తీర్మానమును సభవారు 40-17 వోట్లచే నిరాకరించిరి. సర్దార్ శాంతసింగు, సర్ జయరామ్దాస్ గారలు ప్రతిపాదనమును సమర్థించిరి.

సైవన్సుగారు

ఈశాఖలో గావింపబడిన ప్రతినియామకమును డిపార్టుమెంటువారు సమర్థింపగలరనియు, బర్మా రక్షణార్థులను శాఖలో నియమించుటలేదనియు ఉద్యోగులను నియమించు విషయమున అన్యాయము జరుగుచున్నదనుట కీ॥ శే॥ డా॥ రాఘవేంద్రరావుగారికి అన్యాయముచేయుట తప్ప అన్యముకాదనియు, మహమ్మదీయులు భవిష్యత్తుమీద దృష్టియుంచి, లీగుకు భయపడి, విశేషముగా దరఖాస్తులు పెట్టకపోయిరనియు సివిల్ డిఫెన్సుశాఖ కార్యదర్శి సైమన్సుగారనిరి.

నవాబ్ జాదాలికాయతాలీ

ప్రభుత్వమువారి అసమర్థతను సైమన్సుగారు ప్రకటించిరి. చచ్చిపోయిన వారి మాటలను ప్రభుత్వమువా రుల్లేఖింపవలసి వచ్చినది. లీగు బహుమత్యయును, పలుకుబడిని సైమన్సుగారు ప్రశంసించిరి కాని మహమ్మదీయులను ప్రభుత్వోద్యోగములలో చేరమని చేయుచున్నవారు నిజముగా లీగువారే యనుచో, సైన్యంలోను, ఇతరశాఖలలోను యింతమంది మహమ్మదీయు లుండుటెట్లు తటస్థించును. మహమ్మదీయులు యెక్కువ చేరగోరుచుండిరి. కాని సివిల్ డిఫెన్సుశాఖవారు వారికి ఉద్యోగము లివ్వక పోయిరి. అని ముస్లిమ్‌లీగుపార్టీ డిప్యుటీ లీడరు నవాబ్‌జాదా లికాయతాలీఖాను గారు చెప్పిరి.

వారసత్వపుబిల్లు

వీలునామా ప్రాయకుండ చనిపోయిన వారి వారసత్వమునకు సంబంధించిన బిల్లు నేడు చర్చకువచ్చునని చాలమంది స్త్రీలు సభకు వచ్చియుండిరి. కాని బిల్లును నేడు చర్చింప వీలుకలుగలేదు. రేపుమధ్యాహ్న సమయమున అదిచర్చకు రావచ్చును.

తేయాకు కంట్రోలు ఆక్టు

సవరణ బిల్లు వైస్రాయి అసెంబ్లీలో చర్చ

న్యూఢిల్లీ, మార్చి 23:—

ఇండియన్ టీ కంట్రోలు ఆక్టును యుద్ధ సమయమునను, యుద్ధానంతరము 2 సంవత్సరములవరకు అమలులో నుంచుటకుగాను టి. ఎస్. పిళ్లెగారు ప్రతిపాదించిన బిల్లును నేటి దినం సభవారు చర్చించిరి. తేయాకు తోట వారువిల్లుకు సమ్మతించిరనియు, దేశప్రజలకు తేయాకు సమృద్ధిగానుండునట్లు కంట్రోలు విధానము అమలుచేయబడుననియు పిళ్లెగారు చెప్పిరి.

బిల్లును ప్రజాభిప్రాయమునకు పంపవలెనని మాల్వీయగారు ప్రతిపాదన గావించిరి. తేయాకు ఉత్పత్తిని కంట్రోలు చేయుట ప్రజలకు నష్టమని చెప్పెను సర్ జయరామ్దాస్ గారు అబ్దుల్ గనీ గారి ప్రతిపాదనమును సమర్థించిరి.

తేయాకుతోటలలో పనివారి దుస్థితి

జోషీగారిట్లు చెప్పిరి:—

తేయాకుతోటలలో పనివారిస్థితిగతులు చాల అధ్వాన్నముగా నున్నవి. కూలీల జీతములు బహు తక్కువగా నున్నవి. 12 ఏండ్ల క్రిందట లేబర్ కమిషనువారు గావించిన సలహాలు అమలు పరుపబడి యుండలేదు ఇప్పటికైనను ఈ సలహాలను అమలుచేసి పనివారిస్థితి బాగు పరుపవలెను. సింహళములో కూలీలస్థితి బాగుచేయవలెను కోరుచున్న దేశములు ప్రభుత్వమువా రూరకుండజాలరు.

పి. జె. గ్రిఫిత్సుగారు

పి. జె. గ్రిఫిత్సుగారిట్లు చెప్పిరి:—

42 కోట్ల 10 లక్షల పౌండ్ల తేయాకు ఎగుమతి చేయబడెను దేశప్రజలకు 18 కోట్ల పౌండ్ల తేయాకవసరమై యుండ 14 కోట్ల 70 లక్షల పౌండులు దేశములో నుండెను. కనుక సరుకు లేకపోవుటవల్ల ధరలు పెరుగలేదు. జోషీగారు నాతో వచ్చి తేయాకు తోటలను చూచుచో తేయాకు తోటలలో పనివారి స్థితి విషయమై ఆయన ఉద్దేశ్యములను మార్చుకొనక తప్పదు. పాక్టరీలయందలి స్థితులు కంటె అచ్చటి పనివారి స్థితి బాగుగా నున్నది. కూలీలకు చవకధరలకు ధాన్య మమ్ముచుండిరి. కొన్ని తోటలలో స్థితిగతులు అధ్వాన్నముగా నున్నచో అభివృద్ధి పరుపవచ్చును. ఇందుకు తోట యజమానులు భయపడరు. స్థితిగతులను బాగుగా విచారించి గాని కార్మిక శాసనములు చేయబడలేదు. ఇట్టి విచారణకు గూడ తోట యజమానులు భయపడరు.

డా॥ అంబెడ్కరుగారు

ఇందునిమయమై ఇండియా ప్రభుత్వమువారి తప్పేమియు లేదనియు, లేబర్ కమిషనువారు గావించిన 5 సూచనలలో నాల్గు రాష్ట్రీయ ప్రభుత్వములకును, ఒకటి ఇండియా ప్రభుత్వమునకును సంబంధించి యుండెననియు, తమకు గావించిన సూచనను తాము అమలుచేసి యుండిరనియు, ఆసాము కాంగ్రెస్ ప్రభుత్వమే అలసత్వము జూపెననియు కార్మికశాఖ సభ్యుడగు అంబెడ్కారుగారు చెప్పిరి.

'కార్మికుల క్షేమమును రక్షించుట అత్యంత ప్రధానమని ప్రభుత్వమువారు తలచుచున్నారు. తోటలలో కూలివిషయమై నిశ్చితమైన సంగతులు తెలియవు. కాని ఒక తోటకు మరియొక తోటకు చాల వ్యత్యాసమున్నదని తెలియుచున్నది. ఇట్టిస్థితిని ప్రభుత్వమువారు సహింపరు. కాని నిష్పాక్షిక విచారణ జరిగినమీదట గాని ప్రభుత్వమువారు శాసనములు చేయజాలరు. కూలీలస్థితి అభివృద్ధిపరుపవలెనని నేను అంగీకరించుచున్నాను. ప్రస్తుతస్థితులలో తోటయజమానులు యెక్కువ హాలిని వ్వగిలి యున్నారు. ప్రస్తుత సమయమున విచారణసంఘము నేర్పరుచుట మాత్రము సరియైన పనికాదు, అని డా॥ అంబేడ్కారుగారు చెప్పిరి.

బిల్లును ప్రజాభిప్రాయమునకు పంపవలెను ప్రతిపాదన వీగిపోయెను. బిలును విచారింపవలెనను ప్రతిపాదన ఆమోదింపబడెను. రేపటివరకు బిల్లుపై చర్చ ఆపుచేయబడెను.

భారత అసెంబ్లీ :

ఇండియా-అమెరికా

పరస్పర సహాయ ఒడంబడికకై రాయబారాలు

న్యూఢిల్లీ, మార్చి 23:—

నేడు భారత ఎసెంబ్లీలో కె. సి. నియోగిగారడిగిన ప్రశ్నలకు ప్రత్యుత్తర మొసంగుచు, ఆర్థికశాఖ సభ్యుడగు సర్ జర్మి రెయిస్ మెనుగారిట్లు చెప్పిరి:—

ఇండియా అమెరికా సంయుక్త రాష్ట్రములు పరస్పర సహాయ ఒడంబడిక చేసికొనుటకు గల అవకాశములనుగూర్చి ఇండియా అమెరికా ప్రభుత్వ ప్రతినిధులు ప్రస్తుత సమయమున సంభాషణలు గావించుచున్నారు. ప్రస్తుతము ప్రభుత్వమువారు ప్రకటన చేయగల స్థితిలోలేరు. కాని ఇందుకు సంబంధించిన అన్ని విషయములు జాగ్రత్తగా విచారింపబడుచున్నవి."

ఇట్టి ఒడంబడికద్వారా ఇండియా ప్రభుత్వ మెట్టి బాధ్యత వహింపవలసి వచ్చును? భారతదేశముచేయు సహాయమునకు, పొందు సహాయమునకు పరిమితి యేర్పరుపబడునా? భారతదేశ రక్షణకు గాను తెప్పించుకొను సరుకులకు మాత్రమే భారతదేశం బాధ్యత వహించునా లేక భారతదేశమునుండి యితర దేశములను జయించుటకు మిత్రమండలివారు తెప్పించుకొను సరుకులకు గూడ బాధ్యత వహింపవలసి వచ్చునా అని నియోగిగారు అడిగిరి.

పింఛనుల, నిధి పునర్నిర్మాణ నిధి

పింఛనుల నిధిసేర్పరుచు విషయమునను, యుద్ధానంతర పునర్నిర్మాణ నిధి సేర్పరుచు విషయమునను ప్రభుత్వమువారు రిజర్వు బాంక్ సెంట్రల్ బోర్డు డైరెక్టరులతో నాలోచించిరా యని నియోగిగారు మరియొక ప్రశ్న వేసిరి.

రిజర్వుబ్యాంకువారికిని ప్రభుత్వమునకును జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములు రహస్యవిషయములని సర్ జర్మిరెయిస్ మెనుగారు చెప్పిరి.

నియోగి: అసలు ఉత్తర ప్రత్యుత్తరము లేవైన జరిగినవా?

ఒకరు: అది గూడ రహస్యమే (నవ్వు.)

ఉద్యోగులకు ఆహారపదార్థాల సరఫరా

సెక్రటేరియట్ ఉద్యోగులకు ఆహార పదార్థములిట్లను తెరుచు విషయమై లాల్ చందు నవల్‌రాయ్‌గారడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు ఢిల్లీ యందలి ఇండియా ప్రభుత్వ ఉద్యోగులకు అత్యావశ్యకముగా కావలసిన కొన్ని వస్తువులను సరఫరా చేయు స్కీమును త్వరలో అమలుచేయ ప్రభుత్వమువా రుద్దేశించుచుండిరని హోం మెంబరు చెప్పెను.

శాసనసభ్యులకుగూడ యిట్టి యేర్పాటు చేయ ప్రభుత్వమువారు సంకల్పించుచున్నారా యని యడుగగా, సభవారి కొక కాఫీ హోటలున్నదని తనకు తెలియవచ్చినట్లు సర్ రెజినాల్డుగారు చెప్పిరి.

ఉర్దూ, హిందీ వాడుక

ప్రభుత్వ ప్రచారశాఖవారు (బ్యూరో ఆఫ్ పబ్లిక్ ఇన్‌ఫర్మేషను) తాము ప్రచురించే, కరపత్రములలోను, సచిత్ర పత్రికలలోను, హిందీ, ఉర్దూలను రెంటిని వాడుచున్నారు. అఖిలభారత రేడియోవారు గూడ రెండు భాషలను వాడుచున్నారు. ఏ ప్రాంతములనుండి బ్రాడ్‌కాస్టులు జరుగుచున్నవో ఆ ప్రాంతముల గ్రంథకర్తల యొక్కయు వుపన్యాసకుల యొక్కయు టైలిని ప్రోగ్రాములలో చేర్చుటకు నిరంతర ప్రయత్నము జరుగుచున్నది. కాని ఉర్దూ హిందీ భాషల ఉపయోగము విషయమై లెక్కలు తయారుచేయు నుద్దేశ్యములేదు అని భాయ్ పరమానందగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు సర్ సుల్తాన్ అహమ్మద్ గారు చెప్పిరి.

విద్యావిషయక చీనా ప్రతినిధి సంఘమువారి కార్యక్రమము

బొంబాయి, మార్చి 23:—

విద్యావిషయక చీనా ప్రతినిధి సంఘం వారు బొంబాయిలో చేయదలచిన పని యావత్తూ యీవారితో పూర్తిఅయింది. వీరు బొంబాయిలో యీవారి విక్టోరియా టెక్నికలు జూబిలీ యిన్‌స్టిట్యూటును, హోమిబాబా యిన్‌స్టిట్యూటును చూశారు. ఈవారాత్రి వీరు బొంబాయినుంచి దక్కను హైదరాబాదు నగరానికి బయలుదేరుతారు

హుబ్లీ, మార్చి 23:—

ధార్వారులో హిందీ ప్రచారసభ కార్యదర్శి పండిత సిద్ధనాథ పంతుగారిని త్రినివాసరావు జోగుగారిని పోలీసువారు మొన్నను ధార్వారులో అరెస్టుచేశారు.

పాకిస్థాను దినం సభలు

గాంధిగారి సమాధానం కుదర్చాలను కోరిక

కలకత్తా, మార్చి 22:—

కలకత్తాలో మహమ్మదీయులు యీవారాళ మహమ్మదాలీ పార్కులో పాకిస్థాను దినం నిమిత్తం బహిరంగ సభను జరిపారు. నెనుక బెంగాలులో మంత్రిగా పనిచేసిన హెచ్. ఎస్. సుహ్రావర్దీగారి సభకు అధ్యక్షత వహించి సభలో యీ లాగు చెప్పారు.

గాంధిగారి నిరాహారదీక్ష నిరపాయకరంగా ముగిసింది గనక హిందువులకు ముస్లిములకు సమాధానమును కుదర్చడం విషయంలో గాంధిగారు శక్తివంచన లేకుండా పని చేస్తారని నేనాశపడుతున్నాను. పాకిస్థానకు అన్ని పార్టీలవారున్ను అంగీకరిస్తే యిండియాలో ప్రజా పరిపాలనం యేర్పడుతుంది. గడబిడలేమీ వుండవు గనక ప్రజా పరిపాలనం చాలా శాంతంగా జరుగుతుంది. ఇందుకు పాకిస్థాను తమ ఆభరువరతని ముస్లింలీసువారు యివివరకే చాలాస్పష్టంగా చెప్పేశారు. ఇండియాలో ప్రజలలో హిందువుల సంఖ్యయే మిక్కిలి హెచ్చుగా వుండిగనక యిండియాలో హిందువుల రాజ్యమే యేర్పడాలని హిందువులు పట్టు పట్టేయుంటుంటే దీనివల్ల ముస్లిములకు చాలా అన్యాయం జరుగుతుందని ముస్లిముల భయపడుచున్నారుగనుక వారు దీనికి అంగీకరించరు. కాబట్టి దీనివల్ల దేశంలో వోరాటాలోరీగా యుద్ధాలు జరగక మానవు. ఇస్లాంమతంవారికి శాంతిముఖ్యతమం గనక యీ సమస్యశాంతంగా పరిష్కారం కావడం నిమిత్తం చిట్టచివరవరకున్ను ముస్లిములు గట్టి ప్రయత్నం చేస్తూనేవుంటారు?

"ఈ సభకు వచ్చినవారి కందరికీ పాకిస్థాను ఆశయం మీద గట్టినమ్మకం వుంది. ఇండియాలో ముస్లిములు యితరజాతుల పరిపాలనకు లోబడి వుండడానికి యెన్నటికి అంగీకరించరు. ఇండియా కంతటికి ఒక్క ఫెడరేషనునే యేర్పరచే యెడల ముస్లిములు దానికి లోబడివుండరు." అనే తీర్మానం సభలో ఆమోదించబడెను. (అ. ప్రె)

ఈవారాళ పాకిస్థానుదినం కాబట్టి బెంగాలు అసెంబ్లీలో సభ్యులుగావున్న ముస్లింలీగు పార్టీవారందరున్ను చిన్నచిన్న పాకిస్థాను జండాలను తమకోట్ల బొత్తాములు రంధ్రాలలో గుచ్చుకొని నిన్నటి అసెంబ్లీసభకు వచ్చారు.

లాహోరు ముస్లిముల సభ

లాహోరు, మార్చి 23:—

పంజాబురాష్ట్రీయ ముస్లింలీగు అధ్యక్షుడు మాండటువారు గారి అధ్యక్షత్రింద యీవారాళ లాహోరులో ముస్లిముల బహిరంగసభ జరిగింది. ముస్లింలీగు నాయకులు రాజా గజనఫరాలీఖాను బహదరు జహాల్వీ ఘులాం మొహయుద్దీను, నిమ్నజాతుల వారి నాయకుడు సర్దారు గోపాలసింగ జేమాక్రటికుపార్టీ నాయకుడు శ్రీనేంద్రనాథగార్లు మొదలైనవారు సభలో మాట్లాడారు.

ఎం. ఏ. జిన్నా, అసాం ప్రధానమంత్రి సయ్యదు మహామదు సదుల్లా, డాక్టరు పి. సుబ్బరాయను, సి. రాజగోపాలాచారి, మహమ్మదాబాదు రాజుగార్లు మొదలైనవారు పంపిన తంతివార్తలను అధ్యక్షుడు సభలో చదివాడు.

"ముస్లిములకు స్వయం నిర్ణయాధికారం ముఖ్యంగా వుండాలి. హిందూముస్లింసమస్య వెంటనే పరిష్కారం కావాలి." అని సి. ఆర్. గారున్ను సుబ్బరాయనుగారున్ను వ్రాశారు.

చుగుతేయి వద్ద జర్మనుసంరంభం తగ్గినది

బ్రియాన్స్కుకు ఉత్తరమున జర్మను దాడి

మాస్కో, మార్చి 23:—

యూక్రేనురంగంలో ఖార్కోవుకు ఆగ్నేయమున చుగుతేయివద్ద డానెటునదిని దాటు ప్రయత్నము శిథిలమై పోవుటచేత శత్రువు అచ్చట సంరంభము తగ్గించినట్లు కనబడుచున్నది. ఇంకను ఉత్తరమున డానెట్టును దాటుటకుగాను శత్రువు కొప్పుగా విజృంభించుచున్నాడు. వియల్రాడు ప్రదేశమున యుద్ధము ఏపుమీదుట ఇదే కారణము.

స్మాలెన్స్కు రంగమున స్మాలెన్స్కు వంకకు నెట్టుకొనివచ్చు సోవియటు సేనలు కొన్నిటిని ఆకర్షించి అచ్చట ఒత్తిడి తగ్గించుకొనుటకుగాను మాస్కోరంగదక్షిణ భాగంలో బ్రియాన్స్కుకు ఉత్తరమున జిజిడ్రా వద్ద జర్మనులు కొప్పు దాడి మొదలు పెట్టిరి. తత్ఫలితముగా సాగుచున్న యుద్ధమును ముగియలేదు. నేడు సోవియటు ప్రకటనలో ఇదే ముఖ్య విశేషములు. ఆగ్నేయదిశనుండి స్మాలెన్స్కుకుపోవు సోవియటు సేనలు జిజిడ్రానుండి జర్మనులు ముందుకు పోగలిగినట్టి వేయగలుగుచుండు. కాని జిజిడ్రావద్ద ఇంతవరకు వారికి విజయము సమకూరలేదు. మూడుసార్లు వారు గావించిన దాడులు విఫలమైనవి.

స్మాలెన్స్కు రంగమున జర్మనుల బలహీనస్థితి

స్మాలెన్స్కు రంగంలో మూడువారములు యుద్ధమువల్ల అచ్చటి శత్రుసేనలు బలహీనమయ్యెను.

దుబరోవోనుండి డోరోడుడ్ మీదుగా ఒక సోవియటుసేనయు దుబరోగా వస్సు మీదుగా ఒక సోవియటుసేనయు స్మాలెన్స్కును సమీపింప జాలుచున్నవి.

మాస్కో రంగమున రష్యనుబలము

మాస్కోరంగమున దక్షిణమున ఓరెలను డి ఉత్తరమున బెలుకీయ్యాకీ వరకు వరుసగా రష్యనులు సేనలనుంచిరి. ఈ సేనల వరుసను చుట్టివేయు జర్మనుల ఉద్దేశ్యము ఛేదించివేయుట అసంభవమే గాని తీవ్రమగు పోరాటము మాత్రము తప్పదు.

కాకససులో యుద్ధము చెందలగును

కాకససు రంగంలో నినూన పోరాటము జరుగుచున్నవి. మంచుగడ్డలు కరిగి యిరదసుయుక్తమైన నేల ఇప్పుడు ఏర్పడుచున్నది. త్వరలో రష్యను లిచ్చట గొప్ప యుద్ధము ప్రారంభింపగలిగియుందురు.

పసిఫిక్కులో యుద్ధం శాంతించలేదు

వాషింగటను, మార్చి 23:—

కర్నలు నాక్సుగారు (అమెరికా నౌకాశాఖా కార్యదర్శి) ఇట్లు చెప్పెను. పసిఫిక్కు మహాసముద్రములో ప్రస్తుతం శాంతిగానే వుంది కాని, అచట యుద్ధప్రమాదము ఏరోజున ఆకస్మికంగా విజృంభించునో చెప్పలేము.

27-3-43 తేదీన బ్రహ్మాండమగు

విడుదల

కృష్ణప్రేమ

బెజవాడ — రామా టాకీస్
తెనాలి — పంకజేశ్వర టాకీస్
గుంటూరు — జూపిటర్ టాకీస్
రాజమండ్రి — గజలక్ష్మి టాకీస్

1—4—43 నుంచి

ఏలూరు — పాడురంగ టాకీస్
విశాఖపట్నం — సెలెక్టు టాకీస్

కాకినాడ మొదలగు యితర ముఖ్య కేంద్రములలో

తెలుగు సంవత్సరపు మొదటి వారములో విడుదల కెదురుచూడుడు!

ఫేమస్ ఫిలింసు, స్టారకంబైన్సువారి జాయింట్ ప్రొడక్షన్.





కావలెను

సెకెండుహాండు పోర్టబుల్, అండ్ స్టాండర్డు, టైపురైటర్లు కావలెను బాగుగా పనిచేయుస్థితిలో నుండవలెను. టైపింగు నమూనా, కనీసపు ధర ఇతర వివరములు వ్రాసుకొనుడు.

ADDISON & CO., LTD.
MADRAS.

నోటీసులు

మదరాసు హైకోర్టు

ఇన్ టెస్టేటు జ్యూరిస్ డిక్షను
ఓ. ఎ. 65 ఆఫ్ 1943

ఇండియన్ సక్సెషన్ ఆక్టు ప్రకారము మరియు చనిపోయిన పి. ఎట్టప్ప చెట్టిగారి వారసుల నరింపు.

పిటిషనరు:—టి. నరవయ్య చెట్టి.

చనిపోయిన ఎట్టప్ప చెట్టిగారికి గ్రామ్ ఫోన్ ఆర్కెస్ట్రా కంపెనీ యివ్వవలసిన రూ. 230-4-0 తాను వసూలు జేయుటకు అధికారము యివ్వవలసినదని ఈ కోర్టులో పిటిషనరు దాఖలు చేసిన పిటిషన్ 1-4-43 తేదీ జడ్జిగారిచే విచారణకు వాయిదా వేయబడియున్నదని తెలియజేయుచున్నది.

టి. ఎస్. పురుషోత్తమ్
పిటిషనర్ వకీలు.

300 తంబు చెట్టినిధి, జి. టి. మదరాసు.

మద్రాసు సిటీ సివిల్ కోర్టు

ఓ. ఎస్. నెం. 94 ఆఫ్ 1943.

వాది:—వి. గోవిందస్వామినాయుడు.
ప్రతివాది:—ఆర్. ఏకాంబరనాయకర్.

ప్రిన్సిపల్ సిటీ సివిల్ జడ్జిగారు ది 18-3-1943 వ తేదీన చేసిన ఉత్తరువు ననుసరించి, మద్రాసు, నెం. 142, వాల్టాక్సు రోడ్డునందలి "రామకృష్ణ ఫౌండరీ" వ్యాపారము యొక్క ఆస్తులు 29 అడుగులు, 50 అడుగులు నిడుపుగల కట్టడముయొక్క లీజు హక్కులు, వ్యాపారపు గుడ్విల్‌తో సహా 1943 సం॥ మార్చి 29-వ తేదీ సోమవారం సాయంత్రం No 4 లకు పబ్లిక్ ఆక్షనులో బహిరంగ వేలములో అమ్మబడును.

1. 8. లేథుల పూర్తి సెట్టు, 6 అడుగుల అమెరికన్ హాలో స్పిండిల్ ఒకటి — ఒక్కొక్కటి 8 & 4 అడుగుల కాపర్ బెడ్డుగల యిగ్లీషు రెండు.
2. 77 మెషిన్ డ్రిల్లులు.
3. 1 పూర్తి డైసెట్టు పైభాగం.
4. ముసై 5.
5. ఖన్నాలు, పెద్దవి, డ్రిల్లింగు మెషిన్లు,
6. 7½ హెచ్. పి. బుస్ బేరింగ్. హెచ్. పి. బాల్ బేరింగుగల చూటార్లు 2
7. పాట్రాయి హైస్పీడు ఉలి 91.
8. 2 బ్లోయర్లు.
9. 1 కరుమాక్ పవ్రీ పెట్టు.
10. చిన్న ఉలులు 102.
11. 108 పెద్దసైజు ఉలులు.

మొదలుగాగల యితర యంత్రసామగ్రి, ఆయిలు ఇంజనులు, వాటర్ పళపులు వగైరా రిపేరు చేయుట కుపయోగపడు పనిముట్లు.

పూర్తివివరములు, టి. సి. ఎ. తిరుమలాచారి, అడ్వకేటు, రిసీవరు, నెం. 18, లా ఛేంబర్సు, హైకోర్టు, మద్రాసు వారి నుండి తెలుసుకొనవచ్చును.

టి. సి. ఎ. తిరుమలాచారి,
అడ్వకేటు.
రిసీవరు & కమీషనరు.

ఉచితము

ఫ్రెంచి ఆర్టు ఫోటోలు

యువతీమణుల ఫోటోలు వివిధ పోజులలో తీయబడినవి. రు 0-8-0 ల పోస్టు స్టాంపులు పంపిన శాంపిల్సు పంపబడును. E(2-81)

THE INDO BRITISH CO.,
(Photos Dept,) (A.P.M.) P.B.233, Lahore.

సవామేహ, మేహ పొడలకు

పాలసుగంధితైలము

సవామేహము, మేహ పొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటిని ఖండింపుటలో సజీవయుధం.

20 తు॥ డబ్బి రు 1-8-0. వి. పి. రు 0 7-0.

పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

చిత్రభానుసం॥ ఫాల్గున బ॥ చతుర్థి
1943 సం॥ మార్చి 25 గురువారం
సు॥ వరా 2-11 స్వా ఉ 9-43 వర్జ్యం ప 3-10 మొ 4-44 కు.
బ॥ పంచమి మార్చి 26 శుక్రవారం
సు॥ పం రా 12-36 విశా ఉ 9-6 వర్జ్యం ప 1-0 మొ 2-32 కు.

ఆంధ్రపత్రిక

చిత్రభాను సం॥ ఫాల్గున శు॥ తృతీయ
బుధవారము

పాఠశాలలపై దాడి

సంక్రాంతి పుట్టు డీసంవత్సరం చెన్నరాష్ట్రంలో విద్యా సంస్థలపై నడచుచున్నట్లున్నది. ప్రభుత్వము వారిటీవల ప్రాథమిక పాఠశాలల సంఖ్యను క్రమముగా తగ్గించుచున్నారు. దానికితోడు ఈ వత్సరము కొన్ని జిల్లాలలో జిల్లాబోర్డులు గూడ తమ పరిపాలనయందున్న పాఠశాలలను—వ్యయకర్తన మను పేర- తగ్గించివేయుచున్నవి. ఈ సందర్భమున గుంటూరు జిల్లా బోర్డు స్పెషలు ఆఫీసరు ఉత్తరువు ఆ జిల్లాయందలి ప్రజలనే గాక రాష్ట్రము నంతను గగ్గోలు పరచినది. తాము మాత్రమేల వెనుకబడవలెనని గాబోలు- కృష్ణాజిల్లాబోర్డు స్పెషలు ఆఫీసరు గూడ, తమ బోర్డునందలి పాఠశాలల కొన్నిటి నెత్తివేయుట కిపుడు సూచనలు గావించినటుల దెలియుచున్నది. ఆ సూచనల ప్రకారము, చాల మధ్యమ పాఠశాలలు యెత్తివేయబడును; 100 మంది ఉపాధ్యాయులు—అనగా పాఠశాలల సిబ్బందిలో షుమారు మూడవవంతు— పనులనుండి తొలగింపబడుదురు. ఒకేసారి ఇంత తీవ్రమగు చర్యకు - మరే జిల్లాయందు గాని- స్పెషలు ఆఫీసరులు సాహసించినటులు గనుపింపదు.

భయంకరముగ నున్న ప్రస్తుత పరిస్థితులలో, ఇంతమంది ఉపాధ్యాయులు ఆకస్మికముగ నిరాధారులుగ నొనర్చబడు నెడల వారి సంగతి ఏమి గావలెను. వీరిలో చాల మంది 10, 22 వత్సరముల కాలముగ పని చేయుచున్న పర్మెనెంటు ఉపాధ్యాయులు. ఇంతకాల మీవృత్తి యందుండుకొని, ఇపుడు పొమ్మనుచో, వారెక్కడికి పోయెదరు. ఏ వృత్తుల నాశ్రయించెదరు వీరి కుటుంబముల గతి ఏమి కావలెను? ఈ విషయమున, జిల్లాబోర్డువైనను, ప్రభుత్వ వారివైనను గొప్ప బాధ్యత గలదను విషయము స్పెషలు ఆఫీసరు విస్మరించుట చాల శోచనీయము. రాష్ట్రీయ ప్రభుత్వమువారు మొన్న ప్రకటించిన ఆయవ్యయ పట్టికయందు రానున్న లోటును భర్తీచేయుటకు మార్గాంతరముల చర్చించుచు, ఉద్యోగశాఖలయందు వ్యయకర్తనమును గావించుపద్ధతిని స్పష్టముగ నిరాకరించి యుండిరి. ఆ సిద్ధాంతము, జిల్లాబోర్డులు పాఠశాలలకు మాత్రము వర్తింపవా?

బోర్డు ఆదాయవ్యయముల సరిపుచ్చుకొనుటకు గాను, సెస్సులు ఆఫీసరీసూచనల గావించెనని తెలియుచున్నది. అంతియ గాని, ఇన్ని పాఠశాలలు అనవసరమను కారణముచే గాదు. ఈ పాఠశాలలన్నిటి యందునుగూడ, విద్యార్థులు సమృద్ధిగ నున్నారు. కొన్ని పాఠశాలలలో, విద్యార్థులసంఖ్య అధికమగుటచే అదనపు సెక్షనులు గూడ ఏర్పరుపబడెను. వీని నిపుడు తొలగించుచో, నీ విద్యార్థులు విద్యార్జనకొరకు ఎక్కడకు వెళ్లవలెను. ఈ పాఠశాలలలో ఇరుమించు అన్నియు గూడ పట్టణములకు దూరముగ నున్న గ్రామములయందు నెలకొల్పబడియున్నవి. అందుచే ఈ పాఠశాలలోని బాలురును, బాలికలును, పట్టణములయందలి ఇతరపాఠశాలలకు బోయి తమచదువుల సాగించుకొనగల రని తలంచుటకు గూడ వీలులేదు.

బోర్డువారు ఆయవ్యయముల సరిపుచ్చవలసి యున్నయెడల, తాత్కాలికములగు ఇతర వ్యయముల తగ్గించుకొనవలెను ఇంతవరకును జిల్లాబోర్డుల విరహించుచున్న ప్రజాప్రతినిధులు, ఆ విధముగనే, ఆయవ్యయముల సరిపెట్టుచుండిరి. ఈ సందర్భమున ప్రభుత్వము వారు, ఇతర నిలువలనుండి, విద్యావ్యాప్తికి వెచ్చించుట కనుమతించిన నిదర్శనములుగూడ పెక్కులు గలవు. కేవలము విద్యావ్యాప్తి కుద్దేశింపబడిన ప్రత్యేకాదాయముతోనే, పాఠశాలల వ్యయములను సరిపెట్టుకొనుట సులభము గాకపోవచ్చును. అట్టిసందర్భమున ప్రభుత్వమువారు, బోర్డులకు తగినంత ఇతర ఆదాయ మార్గముల జూపింపవలెను, లేక రాష్ట్రీయాదాయమునుండి దగినంత విరాళము నొసగవలెను. అది సాధ్యముగానిచో, ఇదివరకువలె నితర ఆదాయశాఖలనుండి విద్యాప్రచారముకొరకు సొమ్ము వెచ్చించుటకు అనుమతించవచ్చును. అంతియగాని, బోర్డులు తాత్కాలికముగ తమ పాలనయందున్న సమయమున, ప్రజాప్రతినిధులు గానించిన పర్మెనెంటు ఏర్పాటుల పూర్తిగ మార్చివేయుట న్యాయము గాదు. అట్టి మార్పువలన, దేశమునందు విద్యావ్యాప్తికి తీరనినష్ట మేర్పడనున్నపుడు, ప్రభుత్వమువారిట్టి చర్యలకు సుముఖముగ సంగీకరింపరని నమ్మెదము.

గోరుచుట్టుపై రోకలిపోటు

రోజూ సాయంత్రంపూట మీడియం వేవ్ 211 మీటర్ల మీద వినిపించే తెనుగువార్తలను రద్దుచేసి ఒక్క షార్టువేవ్ మీదనే ప్రసారం చెయ్యడంవల్ల, చెన్నపట్టణంలో పార్కులు మొదలైన బహిరంగ స్థలాల్లో వుండే పబ్లికు రేడియోల ద్వారా మదరాసులోని తెలుగుప్రజలు తెలుగువార్తలు వినే అవకాశం లేకుండా ఇదివరకుచేయబడ్డది. ఇంట్లో సెట్టులుపెట్టుకొని వినగలిగినవారేకొద్దిమందినో మినహాయిస్తే, సొంతసెట్టు లుంచుకోలేని అత్యధికసంఖ్యాకులకు ఈ మార్పువల్ల చాలా అసౌకర్యం కలుగుతున్నది. కాబట్టి ఈ అసౌకర్యాన్ని తొలగించవలసిందుకుమే మిదివరలో రేడియో అధికారులకు హెచ్చరిక చేసి వున్నాం. ఇది జరిగి కొన్ని నెలలు గడిచినా, ఇంతవరకీవిషయాన్ని చక్కబెట్టలేదు సరిగదా, ఉదయం మధ్యాహ్న వేళల్లో మీడియం వేవ్ ద్వారా వెలువడుతూవుండే తెలుగువార్తలను కూడా పూర్తిగా తప్పించి, ఇప్పుడు ఒక్క షార్టువేవ్ ద్వారానే వినిపిస్తున్నారు. కొత్తగా ప్రవేశపెట్టబడిన ఈ మార్పువల్ల మదరాసు ఆంధ్రులు మరొక విధమైన అసౌకర్యానికి లోనౌతున్నారు. చెన్నపట్టణంలో అనేక ప్రాంతాల్లో మీడియంవేవు ప్రసారం వలె, షార్టువేవ్ ప్రసారం స్పష్టంగా వినిపించకపోవడంచేత తెలుగు శ్రోతలు చాలా యిబ్బందిపాలవక తప్పదు. మీడియంవేవులో తెలుగువార్తలను రద్దువేళలా రద్దుచేయడంవల్ల లాభించే పదిపదిహేను మిషాలను మరోవిధంగా సద్వినియోగపరుస్తున్నారా అంటే, ఆసమయంలో ఏవో గ్రామఫోను రికార్డులు వినిపించడంమాత్రమే జరుగుతున్నది. చెన్నపట్టణంలో వుండే లక్షలాది ఆంధ్రశ్రోతలకు క్రమంగా తెలుగువార్తలను వినిపించడంకంటే రేడియో అధికారులీ మార్పువల్ల సాధించిన ప్రయోజనం ముఖ్యమైందనుకోము.

ఇంతేగాక, వారానికి కొన్ని దఫాలు మీడియం వేవ్ ద్వారా వినిపించే యుద్ధ విమర్శలను కూడా షార్టు వేవ్‌లోకే మార్చేశారు. మాతృభాష తప్ప అన్యభాషలు తెలియని ఆంధ్రుల కిది మహాకృతి అని రేడియో అధికారులు గుర్తించలేరా? ఒకవంక తెలుగు దేశానికి ప్రత్యేక రేడియో కేంద్రం లేదని ఆందోళన జరుగుతుండగా, మద్రాసు కేంద్రంలో ఇదివరకున్న సౌకర్యాలను కూడా ఈ విధంగా వొక్కటొక్కటే రద్దుచెయ్యడం ఈ ఆందోళననూ, ఈ అసంతృప్తినీ మరింత రెచ్చగొట్టేందుకు మాత్రమే తోడ్పడుతుంది. వెంటనే ఈ లోపాలు సరించబడని పక్షంలో రేడియోశాఖవారికికూడా ఆంధ్రులనిన సవతితల్లి ప్రేమయే మోనని అనుమానించవలసి వస్తుంది. అట్టి అనుమానానికి రేడియోవారు తావివ్వకుంటారని మేము గట్టిగా ఆశిస్తున్నాము.

దక్షిణ ఆఫ్రికా భారతీయులకు అవరోధములు

దక్షిణాఫ్రికా ప్రభుత్వమంత్రి హెచ్చరిక

కేపుటవును, మార్చి 23:—

బ్రిటిషు దక్షిణాఫ్రికాలోని పెనెటు సభయందు స్వదేశాంగమంత్రియగు హెచ్. జి. లాడన్సుగారు రిట్లుపన్యసించిరి.

నెటాలులోని యూరోపియను లధికంగా నివసించే ప్రాంతాలలోకి భారతీయులు కొలదికొలదిగా ప్రవేశించి నివాసము లేర్పరచుకొనుచున్నారు.

ఇటీవలనే డర్బాను మండల పరిపాలక సంఘ ప్రతినిధులతోను భారతీయుల ప్రతినిధులతోను ప్రిటోరియాలో సమావేశమై సంప్రతించితిని. వారు చెప్పిన విషయములు నిజమైనయెడల, కొత్తగా జరుగుచున్న మార్పులను ఇక మున్ముందు నిరోధించుటం మనకు దుస్సాధ్యమే అగును. కనుక గవర్నమెంటు వెంటనే కట్టుదిట్టమైన శాసనం అమలు పరచవలెను. నేడే ఆ పని చేయవలెను. గవర్నమెంటు అట్టి కట్టుదిట్టములను చేయబోవుచున్నదని నేను భారతీయ సంఘమునకు నేడే తెలియజేయుచున్నాను. నేడే ప్రభుత్వ శాసనంకూడా శాసించవలెను. కాలహరణం చేసినయెడల రాబోయే చట్టముయొక్క నిబంధనల బాధ లేకుండా తప్పించుకొనుటకు ప్రజలుఇప్పుడే వెనెంటనేఅనేకట్టుదిట్టములను వేగంగా చేసికొనగలరు. కనుక వెంటనే నేడే ప్రభుత్వ చట్టమును శాసించాలి. ఈచట్టమును శాసిస్తే జాతిపక్షపాతమును చూపినట్లగును. కాని, ప్రస్తుత మేర్పడినసమస్య జాతివిభేదభావం వల్లనే ఏర్పడింది. గవర్నమెంటు వెంటనే చర్యజరుపనియెడల కొట్లాటలు జరుగవచ్చును. కాబట్టి గవర్నమెంటు వెంటనే చట్టమును శాసించవలెను. ఈసభా సమావేశంలోనే ఆ చట్టమును శాసించవలెను. బ్రూకుకమిటీవారి నివేదికలోని సూచనలపై ప్రస్తుత వ్యవహారవిషయ మంత్రియు ఆధారపడియున్నది.

పోపుగారి ఆరోగ్యం

లండను, మార్చి 23:—

వాటికాను సిటీ నుండి వెలియవచ్చిన వార్తగా జర్మనరేడియో యిట్లుప్రకటించెను. పోపుకు దగ్గుగాఉంది. కాని ఆతురత కెందవలసిన అవసరం లేదు. నేడు, రేపు, ఎవరున్నూ మాట్లాడుటకు వీలులేదన్నారు. కనుక వారిని సందర్శించుటకు నుంగుగా చేసికొనబడిన నిర్ణయములు రద్దుచేయబడెను.

కాసాబ్లాంకా వద్ద అమెరికను నౌకాశ్రయము

వాషింగటను, మార్చి 23:—

ఆఫ్రికాఖండ వాయవ్య కోస్తాలోని కాసబ్లాంకా వద్ద నౌకాశ్రయము ఏర్పాటు చేయబడినదని అమెరికను నౌకాశాఖవారు ప్రకటించిరి.

ప్రాణభయం లేదు

సరోజినీదేవి ఆరోగ్యము గూర్చి డాక్టరుల ప్రకటన

పూనా, మార్చి 23:—

పర్ణకుటిలో డాక్టరులు శ్రీకోయాజీ, మెహతాగార్లు యీవాళ మళ్లీ సరోజినీదేవి గారిని పరీక్షించి వారి ఆరోగ్యస్థితిగూర్చి ఇట్లుచెప్పిరి.—

"సరోజినీదేవిగారికి గండం గడిచింది. ఇక ప్రాణభయంలేదు. జ్వరం యింకా పూర్తిగా వదల్లేదు. ఈవాళకూడా జ్వరం వుందిగాని అది చాలాకొద్దిగా నే వుంది ఇంకా కొన్నిరోజులు దాకా వీరు పూర్తివిశ్రాంతి తీసికోవాలి ఈవాళ వీరికి చాలా బలహీనంగానే వుంది ప్రజలు ఖంగారుపడేందుకు తగిన కారణం యేమీకూడా మాకు కనబడలేదు.

పూనాకు జయసూర్యనాయుడుగారి రాక

సరోజినీదేవిగారి పెద్దకొడుకు జయసూర్యనాయుడుగారు దక్కన్ హైదరాబాదునుంచి రెండు మూడు రోజుల్లోనే పూనావచ్చి తన తల్లిని చూస్తాడని తెలిసింది. పూనానుంచి సరోజినీదేవిగారిని హైదరాబాదు తీసుకొనివెళ్లడానికి డాక్టరులు యిష్టపడే టంతవరకు యితడు కూడా పూనాలోనే వుంటాడు. తరువాత తల్లీ కొడుకు హైదరాబాదు వెళతారు అని తెలిసింది. (యు. ప్రె)

సరోజినీదేవిగారికి ఇంకా జ్వరమున్నది

పూనా, మార్చి 23:—

శ్రీమతి సరోజిని నాయుడుగారి ఆరోగ్యం గూర్చి విచారణ చేయగా యీ వివరాలు తెలిసెను. నిన్నరాత్రిమండి ఆమెకు జ్వరము 101 డిగ్రీలుగా నున్నది. కొంతడోకకూడా నుండెను. ఈవాళ వుదయము ఆమె కొంత ఆలసియున్నది. శ్రీమతి నాయుడుగారి తోబుట్టువులు శ్రీమతి సునాలినీదేవి, శ్రీమతి సుహాసినీదేవి గార్లు ఆమెను చూడ్డానికి ఈవాళ ఇక్కడికి వచ్చారు. హైదరాబాదునుండి ఆమె భర్త బొంబాయి నుండి మదాంసోఫీ కూగారు ఆమె ఆరోగ్యం విషయమై విచారణ చేశారు. మలేరియాతో బాధపడుచున్నట్లు తెలుస్తున్నది. హృదయము, మూత్రకోశము లివరులలో జబ్బు అలాగేనున్నది.

రాజప్రతినిధి జవాబు

జయకరుగారి భవనంలో నాయకులఆలోచనలు

బొంబాయి, మార్చి 23:—

రాజప్రతినిధి వద్దనుంచి తనకువచ్చిన జవాబులోని విషయాలను సర్ తేజబహదరు సప్రూగారు ఆలహాబాదునుంచి బొంబాయి లోవున్న ఎం. ఆర్ జయకరుగారికి తెలియజేశారు. ఈవాళ జయకరుగారి భవనంలో జయకరు, మస్సీ, భూలాభాయి గార్లు యీ విషయాలనుగురించి కొన్నిగంటలసేపు ఆలోచించారు. తాము రాజప్రతినిధికి పంపవలసిన మెమోరాండంలోని అంశములను ఢిల్లీ వెళ్లవలసినవారి పేర్లను వీరు యింకా బాగా ఆలోచించిన తరువాతనే నిర్ణయిస్తారు. రాజప్రతినిధి జవాబులోని అంశాలను యీవాళ జయకరుగారి భవనంలో జరిగిన ఆలోచనల వివరాలను మస్సీగారు బొంబాయిసభకువచ్చిన నాయకుల కందరికిన్నీ నేడే తెలియజేసారని తెలిసింది. (ఆ. ప్రె.)

చైనాలో ప్రత్యేకాధికారములు

ఇటలీ, స్పెయిను, ఫ్రాన్సుల పరిత్యాగు

లండను, మార్చి 23:—

జపానులోని టోకియో నుండి యీ క్రింది వార్త తెలియుచున్నదని జర్మను రేడియో యిట్లు ప్రకటించెను.

చైనాలోని నీకింగు నగరమందు ఫ్రాన్సు కున్నూ, ఇటలీకిన్నీ స్పెయినుకున్నూ గల ప్రత్యేక స్వాతంత్ర్యాధికారములను ఆ మూడు రాజ్యాలు వదలుకొన్నవి.

లంచాలుపుచ్చుకొన్నందుకు శిక్ష

న్యూఢిల్లీ, మార్చి 23:—

బీహారురాష్ట్రానికి చెందిన ఇద్దరుపోలీసు ఉద్యోగులకు ఒక ఎకైజు సబ్ ఇన్ స్పెక్టరుకు దర్బంగా సెషన్సుజడ్జి ఐ. సి. సి. సెక్షను 161 క్రింద (లంచాలు తీసుకొన్నవారు మరియు విధించిన శిక్షలనిమయి నారు పాట్నా హైకోర్టులో అపీలు చేయగా అపీలు నిరాకరింపబడెను. అటుపైన వారు ఫెడరలు కోర్టులో అపీలు దాఖలుచేసిరి. ఫెడరల్ కోర్టు ఫుల్ బెంచి ప్రధాన న్యాయమూర్తి, సర్ యస్. వరదాచారి, సర్ అమీర్ అలీగార్లు యీ దినం పోలీసు ఉద్యోగుల అపీలు చెల్లదగినది కాదని నిరాకరించిరి.

సంపాదక లేఖ:

మదరాసు రేడియో-

తెలుగువారికి అవకృతి

ఆంధ్రపత్రికా సంపాదకులకు!

మదరాసు రేడియో స్టేషనువారు కొంతకాలంనుంచీ, మదరాసునగరంలో పార్కులందు, పబ్లికు రేడియో నిలయములందు తెలుగువార్తలు వినబడకుండా చేశారు. అనగా 211 మీటరులో తెలుగువార్తల ప్రసారం నిలుపుచేశారు. శ్రోతలు తెలుగువార్తలు విందామని వెళ్లి ఆవేళకు ఏ గ్రామఫోను రికార్డులో వినబడితే ఆశాభంగం చెంది వచ్చేవారు. ఆ విషయం పత్రికలలో కొంత ఆందోళన జరిగినా రేడియోస్టేషను అధికారులు గమనించి నట్లనుపడదు.

ఇకి యిట్లుండగా కొద్దిరోజులనుండి ఉదయం 7-25 గం. మధ్యాహ్నం 2-5 గం కూడ తెలుగువార్తలు 211 మీటరుబాండుపై వినబడకుండాచేశారు. కారణం వారికే తెలియాలి. దినానికి మూడుసారులు తెలుగులో వార్తలు ప్రసారం చేయబడుతూవుంటే ఒకసారైనా మదరాసులోనున్న తెలుగువారికి వినిపించే అవకాశం కలుగుండా చేయడంలో ఉద్దేశం ఏమిటి? మదరాసు నగరంలో తెలుగువారులేరని రేడియో అధికారులన సాహసింపజాలరు. ఉన్నవారు తమకు స్వంతరేడియోలుంటే పార్టువేవుమీటరు బాండులో వినవాలి. అట్లా స్వంత రేడియోలు యెక్కువమందికి ఉండవుకదా! బజారుపార్కులలోను కాఫీ హోటల్సులోను స్కూళ్లలో వార్తలు వినడానికి చేరేవారి సంఖ్య యే స్వంతరేడియోలున్నవారిసంఖ్యకన్న యెక్కువ వుండును. పైగా చిన్నరేడియోలు కలిగి, పార్టువేవు వినబడని యంత్రాలు మాత్రమే గలవారు కొందరుంటారు. అట్టివారందరికి రోజుకొకసారి అయినా తెలుగువార్తలు వినబడేటట్లు 211 మీటరుమీద ప్రసారంచేయుట రేడియోవారి విధియని చెప్ప సాహసించుచున్నాను.

మీడియంవేవులో తెలుగువార్తలు లేకుండా చేయడంవలన ఉత్తరోత్తరా ఆంధ్రులకు కలిగే నష్టమొకటిగలదు. మదరాసు నగరంలోనుండే తెలుగువారికి, పాఠశాలలో తెలుగుబోధకులు విద్యాధికారులు చేస్తూవుండగా, బజారు గాలివార్తలేగా తెలుగులో వినవనవకాశంలేకుండ రేడియోవారు చేస్తే, యిక విధిగా యిక్కడ, ఆంధ్రులు అరవభాషకు అలవాటుపడవలసి వస్తుంది. ఈవిధంగా ఆంధ్రభాషకు ఆల్ ఇండియా రేడియోవారు అపకారం చేస్తున్నారు. అదిబుద్ధిపూర్వకంగా చేస్తున్నారేదో, అజ్ఞానచితంగా చేస్తున్నారో కాని ఆపకారం మాత్రం అవును. ఆవిషయం గమనించి, రేడియోస్టేషనులో నున్న అధికారులు ఆంధ్రులకు తగు న్యాయం చేకూర్చవలెను.

రేడియో ఉద్యోగులారా! కారు యిపుడు ఆంధ్రదేశంలో సంచారం చేస్తున్నారని పత్రికల్లో చదువుచున్నాము. మదరాసు ఆంధ్రులకు జరుగుచున్న అన్యాయం గుర్తించుటకు యీనగరంలో తగు విచారణచేయుటకుగూడ ఒకరిని నియమించి సమాచారం తెలుసుకొని తగురీతి న్యాయం జరపాలని కోరవచ్చునా? సాయంకాలం తెలుగువార్తలు తీసేసేరని మొర్ర పెట్టుకుంటే ఉదయం మధ్యాహ్నం కూడా తీసేసినట్లు, యిపుడు యీ విషయం మొర పెట్టుకుపోవడానికి తెలుగు ఉపన్యాసాలు కూడా వినపడకుండా చేస్తారేమో!

అన్నట్లు, అదికూడా అపుడే జరిగింది. వారం వారం యుద్ధ విమర్శలు, యితర ఉపన్యాసాలు తెలుగులో మదరాసు పార్కులలో వినబడుతూవుండేవి. ఇటీవల వినబడడంలేదు, కారణం? ఎంతసేపు గ్రామఫోను పాటలు, నాటకాలు సంగీత విద్వాంసుల పాటలు మాత్రమే యికముందు మదరాసునగరంలో వినిపిస్తూ, తక్కినవన్ని తీసేయడానికి మదరాసు రేడియో అధికారులు సంకల్పించునట్లు తోస్తున్నది.

ఈ వ్రాత రేడియో అధికారుల దృష్టిని పడుతుందనీ యీ అన్యాయానికి విరుగుడు ఉంటుందనీ నమ్ముచున్నాను.

మదరాసు.
మార్చి 23 } "లైసెన్సీ"

బియ్యం డిపోలు

మదరాసు, మార్చి 23:—

మదరాసునగరంలో యీ దినము 17 స్థలములలో బియ్యం విక్రయించు యేర్పాటు చేసు కార్పొరేషను సంఘంవారు నిన్నటి సభలో ఆమోదించిరి:— చాకలిపేట కార్పొరేషను మస్లింపాఠశాల, కాసిమోడు కార్పొరేషను స్కూలు, పార్కుటవును వెంకటాచలముదలిపేటి, స్ట్రాహాన్సురోడు, చింతాద్రిపేట అరుణాచల నాయకు వీధి, గొయాంతోపు వాగప్పముదలిపేటి, నాచికుప్పం దక్షిణాదిపేటి రోడు, మందవిల్లివీది మైలాపూరు, ఎస్ప్లనేడు పండ్లమార్కెటు, చూళయి మల్లయ్యమార్కెటు, పరసువాకం టాన్ స్ట్రీటు, త్యాగరాయనగరు మార్కెటు, మూరుమార్కెటు, కీల్పాకు వాటరువర్కు వద్ద.

స్థానిక వార్తలు

విక్టోరియాదాణి

7, వ ఎడ్వర్డు నాణెములచలామణి

మదరాసు, మార్చి 24:—

విక్టోరియా రాణి, 7 వ ఎడ్వర్డు ముద్రలుగల రూపాయి, అర్ధ రూపాయినాణెములు రిజర్వు బ్యాంకు ఇష్యూశాఖవారు 1943 ఏప్రిలు 30 తరువాత పుచ్చుకోరు. అని వార్యకారణాలనే ఆ రోజు సరికి దాఖలు చేయలేకపోయిరని సంతృప్తికరమగు కారణము చెప్పగలిస్తే అపుడు పుచ్చుకుందుకి అవకాశము గలదు. కాని అందరు 30-4-43 లోగ దాఖలు చేయాలి అని ప్రభుత్వమువారు ప్రకటించిరి.

ఉద్యోగుల మారులు

ఎస్. సచ్చిదానందం పిళ్ళైగారు, ఉత్తరార్కాటుజిల్లా విద్యాశాఖోద్యోగి ఏప్రిలు 3 నుండి జులయి 27 వరకు సెలవుపై కొనసాగి ఆపైని ఉద్యోగంనుండి విరమింతురు.

మదరాసు ప్రభుత్వ పబ్లికువర్కుశాఖ కార్యదర్శియగు డి. డి. వార్యగారు, ఐ. సి. ఎస్. భారతప్రభుత్వంలో యుద్ధరవాణాశాఖ జాయింటు కార్యదర్శిగ నియమింపబడిరి.

సి. కె. విజయరాఘవన్ గారు పబ్లికు వర్కుశాఖ కార్యదర్శిగ నియమింపబడిరి.

ఎస్. ఆర్. సీతాపతిగారు, పి. ఆర్. నాగభూషణంగార్లు, తాత్కాలికంగ అసిస్టెంటు ఇంజనీరులుగ నియమింపబడిరి.

ఎం. రామయ్యగారు, కడప పోలీసు ఇన్ స్పెక్టరు తిరుపతి డిప్యూటీ సూపరింటెండెంటుగ నియమింపబడిరి.

ఎస్. అరుబదానుగారు, విశాఖపట్నం డిప్టీకలెక్టరుగ నియమింపబడిరి.

సి. రాజగోపాలాచారిగారు, వేడుకయం ఢిల్లీకి వెళలిరి వైస్రాయివద్దకు నాయకుల సభా రాయబారవర్గం సందర్భమున వెడలిరని తెలియుచున్నది.

ఎస్. రంగనాథంగారు, కడపజిల్లా కలెక్టరు, చింగల్పట్టు కలెక్టరుగ మార్చబడిరి.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, మార్చి 24:—

(331 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

కొత్తరకం మెషిన్‌పప్పు	ఆఫీసురకం
,, ,, ,,	79-0-0 80-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు	
గలది 1-కి	విలు చెక్కురకం ఫ్టాకులేదు
ఎక్సుపెల్లర్	165-0-0
టెంకాయనూనె 38 పౌనులు గల	
డబ్బా 1-కి	17-12-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు	
పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	200-0-0

చక్కెర

కాన్పూరు	42-1-9 43-11-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మార్చి 24:—		1-0 గం.
పవరను 1-కి	(లోపు ధర)	50-0-0
పవరను 1-కి	(పిల్లర ధర)	50-4-0
పెట్లా బంగారు	(తులం)	71-0-0
గోల్డు మూసా తులము 1 కి		70-8-0
సీమవెండి తులము 100-కి	(కిడి)	110-2-0
వెండి తులం 1-కి		1-2-0

లోటస్

చిరకాలపు గనోరియాను గూడ రూపుమాపుటలో అద్వితీయమైనది.

ఇండియాలో అంతటను సుప్రసిద్ధవైద్యులచే వాడబడి, సౌభాగ్యతాపత్రములు బహుకరించినది. ఆహారనిర్బంధన లేమియూ లేవు. వెల ఒక్క బుడ్డి రు. 5 పోస్టేజి వేరు. 5 (2-79)

PADAM CHEMICAL WORKS,
44, Candhi Square, Lahore.

సమస్య పరిష్కరింపబడినది

కోల్పోయిన దానుదృష్టిని తిరిగి సంపాదించుకొనుట, ప్రతి మానవునకు, సృష్టి ఆరంభం నుండి కోరిక మెండుగానున్నది. శుక్రీకరముయొక్క గుణములకు నిగ్రహశక్తినిచ్చునట్లు, "స్పెషల్ నర్వాల్" ముఖ్యమైనది. అది మనస్సుకు, నరాలకు, రక్తనాళాలకు పటుత్వాన్ని కలిగించి, దేహదారుఢ్యతను, రక్తాన్ని వృద్ధిచేసి, జీర్ణశక్తినికి, మూత్రపిండాలకు బలం చేకూర్చును.

వెల పెద్దసైజు రు. 50/- చిన్నసైజు రు. 12/8

సోలిడిస్ట్రిబ్యూటర్లు: NASH & ELLIS
(9) PROSPECT CHAMBERS
Annexe Fort, Bombay.

ఉత్తర సర్కారు జిల్లాలలో

A. S. T. F. రోడ్రిగ్జ్ కంపెనీవారిచేత తయారు చేయబడిన పద్మియెముకల పొడి, ఉపకాలట్టి యెముకలపొడి, కొమ్ము గిట్టలపొడి, మరియు అన్ని పైరులకు నత్రకపచ్చు మిశ్రమపు యెరువులు అమ్ముటకు ఏజంటులు కావలెను.

బలుసు వెంకట కృష్ణారావు,
చీఫ్ ఏజెంటు & డిస్ట్రిబ్యూటరు.

A. S. T. F. రోడ్రిగ్జ్ కంపెనీ, గుడివాడ - బెజవాడ.

ది ఆంధ్రా పేపరు మిల్సు కంపెనీ లిమిటెడ్,
రాజమండ్రి.

రద్దు గాగితాలు, పాఠ్యపుస్తకములు, కవర్లు, చిత్రా అవర్జా పుస్తకములు, పారుములు, మరియు దేనిపాత గుడ్డలు, వగైరాలు మాకు భారీగా కావాలి. [illegible] సహా పైచిరునామాకు పంపుటకే [illegible]

అగ్ని, మోటారుకారు
బీమాకు

•యునైటెడ్ ఇండియా
ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు,
ఎస్ప్లనేడ్,
మద్రాసు.

టెలిఫోన్ : 4241
Grams : "UNIGEN"
పోస్టుబాక్సు : 1207.

సామాన్య రుగ్మతలు నెం. 1

ఇవి కారణములై యుండవచ్చును.

ఆహారములో అమితముగా కార్బోహైడ్రేట్ పదార్థములు (వరి యన్నము, పిండిపదార్థాలు, తీపి వస్తువులు మొదలైనవి) వుండుట యకృత్, సహజముగ చేయవలసిన పనిని చేయలేకపోవచ్చును: అంటేత ఒక ప్రమాణంలో శరీరానికి అవసరమైన ఆమ్లరసము ఉత్పత్తి కాకపోవడము. యకృత్‌కు బాత్తిడి, తీవ్రమైన అజీర్ణము. మూత్రకోశములో రాళ్లు, ఇట్టి వాటిపర్యవసానముగ కామెరలు ప్రవేశించును. వ్యాధిసూచనలు: యకృత్ సంబంధమైన అచేతన, విపరీతమైన మలబద్ధము, దేహచ్ఛాయ పాలిపోవుట, పలుకరిస్తే కోపమువచ్చుట, దేనిమీదనైనను మనస్సును లగ్నముచేసి యోచించజాలకపోవుట.

చికిత్స: పైన ఉదహరించిన అన్ని అవస్థలలోను లివర్జన్ సరియైన ఔషధము. శాస్త్రీయ పద్ధతులను అనుసరించి ప్రసిద్ధిగన్న దేశీయ మూలికలు కాలేయమునకు బలముచేయగల రసాయనముల మిశ్రమము. యకృత్‌ను అత్యంత స్వల్ప కాలములోనే సాధారణస్థితికి తీసికొనివచ్చును.

లివర్‌జన్ తయారు చేయుటకు ఉపకరించే మూలికల పాళ్లు యేండ్ల పరిశోధనకును రోగ చికిత్సా పరీక్షకును గురియైన మీదనే స్థిరముచేయబడినవి.

సాండర్
ఫార్మసూటికల్ వర్క్స్ లిమిటెడ్
కలకత్తా

PK 1, TG.

సిటీ స్టాకిస్టులు:—మెసర్సు ఏ. ఎస్. నాయగర్ అండు కో, 2 సుబ్రహ్మణ్యం సందు, రత్తన్‌బజారు పి. టి. మద్రాసు.

సహకారసంఘాలద్వారా ఆహారద్రవ్యాలసరఫరా

ప్రభుత్వం పూనుకొని బీదసాదలకు గుడ్డకు కాటికి కొరతలేకుండ చేయవలెను

[నరసింహదేవర సత్యనారాయణగారు]

మన రాజధానిలో ఆహారపదార్థముల ధరలు మితిమీరి పెరిగిపోవుచున్నవి. బీదసాదలకు కావలసిన సరకులకు ఇట్టి హెచ్చు ధరలు గత యుద్ధసమయములో లేవు. డబ్బువకూ, అనగా కానీకి అంగట్లో కొరకేపరుకులేదు. రూపాయి విలువ తగ్గిపోయినది. ఆహారపదార్థములు సరవరలు పెరిగినవికాని, కూలివాలి చేసుకొని బ్రతికే కార్మికుల కూలీరేటు పెరగలేదు. అందుచే గ్రామజీవనము దుర్భరమగుచున్నది. రోజురోజుకూ దైన్యస్థితి హెచ్చుచున్నది.

రాష్ట్రంలో పండేపంట

మన రాజధానిలో పండేపంట మనకు సరిపోదని యాంధ్రకు తెలిసినవిషయమే. రెండుకోట్ల 75 లక్షల ఎకరముల సాగుబడిలో ఒకకోటి ఎకరములు ప్రత్యేకముగా మన రాజధానిలో పరిపంట సాగుబడిచేయబడుచున్నది. ఇందుమూలమున 46 లక్షల టన్నుల ధాన్యము పండుచున్నది. రాష్ట్రములోని 5 కోట్ల జనమునకు 51 లక్షల టన్నుల ధాన్యము కావలయును. ఇదికాకుండా నీలోను, తిరువాంకూరు, కొచ్చిను, మైసూరు, హైదరాబాదు ప్రాంతములకు 5 లక్షల టన్నుల బియ్యము సరఫరా కావలయును. మన రాష్ట్రమువారు మన యిరుగు పొరుగు వారు ప్రతిపాలువా యిరువలో బర్మా నుంచి 10 లక్షల టన్నుల బియ్యము దిగుమతి చేసుకొనుచున్నాము. ఈ పది లక్షల టన్నుల బియ్యము నేడు మనకు లభించక పోవడముచేత మన రాజధానిలో బియ్యము కరువు వచ్చినది.

వంటలనభివృద్ధి చేయు ఉద్యమం

ఈ లోటు భర్తీ చేయుటకే ప్రభుత్వమువారు ప్రజలూ యెక్కువ పంట పండించుటకు తహతహలాడుచున్నారు. ప్రచార ప్రబోధములు విరివిగా జరుగుచున్నమాట వాస్తవమేకాని కార్యనిర్వహణములో మాత్రము అంతగా ఫలితము కనబడుటలేదు. కాలమానము వ్యత్యాసముగానున్నది వర్షములు లేవు. ధాన్యము పండినమట్టుకైనా యొక ప్రాంతమునుంచి యింకొక ప్రాంతమునకు పోవుటకు రైలు సౌకర్యములులేవు. భాగ్యవంతులు యిండ్లను, సహకారసంఘాల గాదులలోను ధాన్యము నిలువ చేయబడియున్నవి. బీదవాళ్లకు ధాన్యము కుటుంబమునకు సరిపోవునంతి నిలువ చేసుకొనుటకు తగిన ఇండు లేవు. కొనుటకు ఆస్కారము లేదు. నిలువ చేసుకొనుటకు డబ్బులేదు. ఏరోజు బియ్యము ఆరోజు కొనుక్కోవలసినదే కాని బీదసాదలకు దాచుకొనుటకు అవకాశములేదు. అంగడియే వీరి ఆస్కారము. ఏ రోజున కారోజే అంగడిలో ధరలు విపరీతముగా పెరిగిపోవుచున్నవి. ఇక వీరికి గత్యంతరము లేదు.

సహకార గ్రామసంఘాల ఉపయోగం

ఈ తరుణములో సహకార గ్రామసంఘములు మహోపకారము చేయవలెను. నిబంధనలలో దొట్టిలోపమును లేదు. సభ్యుల యుపయోగము నిమిత్తము ఆహార పదార్థములు నిలువచేయుటకు సమష్టి ఆస్తి మెంబర్లకు శాంతనుచేసి, సంఘము తరఫున గాది అద్దెకుతీసి, సభ్యుల అవసరము వెంబడిని అప్పులు ద్రవ్యరూపకముగా గాక, సరుకు రూపకముగా మెంబర్లకు జారీ చేయవచ్చును. గ్రామములోని ప్రతియింటి యజమానిని సంఘములో సభ్యునిగా చేర్చుకొని గ్రామ మొత్తమునకు కావలసిన బియ్యము బట్ట, అనగా ప్రజాసామాన్యమునకు కూటికి, గుడ్డకు సహకార సంఘముల ఆస్కారము యీ తరుణములో చేసిన ప్రజా సామాన్యమునకు సహకారోద్యమ వాయకులు మహోపకారము చేసినవారగుదురు.

ఆలమూరు గ్రామసకలార్థ సహకారసంఘము తరఫున యిరవదివేలరూపాయిల బియ్యము, పదివేలరూపాయిల బట్ట యీ రీతిగా సభ్యులకు అందచేయబడినవి. ప్రతి సభ్యునినుంచి అనాదినము ఆతని ఆర్జనలో నుంచి రోజువకు 1 అణా తక్కువకాకుండగా వసూలు చేయబడుచున్నవి. అప్పులు తీర్చివేయబడుచున్నవి.

నిలవమొత్తాల సద్వినియోగం

ఉద్యమములో నేడు కోట్లకొలది రూపాయిలు ఖర్చుపరచుటకు అవకాశము లేక నిలువచేయబడి యున్నవి. రాష్ట్రములోని 15 వేల సహకార గ్రామసంఘములు వేయి స్టోర్సు సంఘములు రెండు వందలలో కొన్ని అందు నేలుసంఘములు ఒక్క ప్రణాళికతో పనిచేసిన యీజిల్లాలకొజిల్లా, ఏ తాలూకా కాతాలూకా ఏగ్రామమున కాగ్రామములో ఆహారపదార్థములు ప్రజల కందజేయుటకు యిట్టి కొరతలేదు. జిల్లాబ్యాంకులు రాష్ట్రీయ బ్యాంకులలోని ధనమునకు తగిన వినియోగము కలుగును. తగిన ప్రణాళికలేక, నడిపించెడి నాయకత్వములేక యుద్యమము నేడు నీళ్లు కారుచున్నది. ప్రభుత్వమువారు తగిన చేయూతనొసగినచో యీ తరుణములో సహకారోద్యమముద్వారా మహోపకారము ప్రజాసామాన్యమునకు చేయవచ్చును. మదరాసుప్రభుత్వభారము వహించిన పించుచున్న గవర్నరుసహోదర్లలో 4 గురిలో నున్నట సహకార రిజిస్ట్రారు పదవిలో యుండి యుద్యమ పురోభివృద్ధికి తోడ్పడినవారయ్యును, యుద్యమము ద్వారా ప్రజా సామాన్యమునకు ఆహార పదార్థము సరఫరా చేయుటవిషయమై తగిన ప్రోత్సాహము బోధము తగినంత కలుగకపోవుట శోచనీయము.

ప్రభుత్వ ఆదరణ అవసరం

ప్రభుత్వ సహాయము లేనిదే యిట్టి మహత్తర కార్యభారము వహించుట సామాన్య సంఘములకు సెంట్రలు బ్యాంకులకు సాధ్యం కాదు. రిజిస్ట్రారు సిబ్బంది ప్రచార ప్రబోధములు కావించినంత మాత్రమున ఫలితము చేకూరదు. ప్రభుత్వమువారు అవాంతర సమస్థులకు బ్యాంకులకు హామీయిచ్చిన రాష్ట్రీయ బ్యాంకు సెంట్రలు బ్యాంకులు ధనము విస్తారముగా వినియోగించి ఆయా ప్రాంతములలోని ఆహారపదార్థములను నిలువచేసి, ప్రజలకు రసమైన ధరలకు పోటీలేకుండ సరఫరా చేయగలవు ఈహామీనా సహకారబ్యాంకుల వారు ప్రభుత్వమువారిని యిదివరలోనే అడిగియుండిరి కాని యింతవరకు యిదమిత్థమేమైనది ఫలితము తేలలేదు. సహకార సంఘనాయకులు ప్రభుత్వమువారి ఉత్తరువులకై ఆశపెట్టుకొనక తమకు అవకాశమున్నంతలో ఆయాప్రాంతములలో ధాన్యములను నిలువచేసి ప్రజాసామాన్యమునకు యీ తరుణములో అమూల్యసేవచేసి యుద్యమప్రాశస్త్యము ప్రజల కరిగించుట ధర్మము.

అద్భుతకరసాయనం

ఇందు అద్భుతం వక్షస్థలం కల్గు. మహా నిర్బాధక, నీరసం తగ్గించి బలంచేయును. స్త్రీపురుషులకు ఖచ్చిత్తు అద్భుతము. తులా రు॥ 3/-

జోసో కెమికల్సు, కాకినాడ.

మీ వెంట్రుకలను కాపాడుటకు మార్గము

మీ వెంట్రుకలను కాపాడుకొనటం మీ చేతుల్లోనే వుంది. చాలా సులభం. కేశములు పెరగటానికి చాలా తోడ్పడుతుంది. వాటి అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా

కామినీయా నూనె (గిప్టర్లు)

ఆపని చేస్తుంది... మళ్లపురానిది... దాని అద్వితీయమైన నువాసన పేరుకు తగినట్లు పని చేస్తుంది.

1 సీసా రు. 1. 3 సీసాలు రు. 2/13.
వి. పి. ఖర్చులు వేరు.
రు. 0-0-9 స్టాంపులు పంపిన్ల లాంటిది పంపబడును.
అన్ని చోట్ల దొరకును.
తులా ఇంట్లు

ఆంగ్లో ఇండియన్ డ్రగ అండ కెమికల్ కంపెనీ,
బొంబాయి, 2.

కిరసనాయిలు
పొదుపు

లాంతరు

ఇండియాలో హరికేన్ లాంతర్లు 5 కోట్లకు మించివున్నవని అంచనా చేయబడినది. ఈ లాంతర్లు ఉపయోగించే వారందరూ—యీ క్రిందపుదహరించిన అతి సూక్ష్మనియమాలను అనుసరిస్తే—విలువయైన కిరసనాయిలును యెంతో పొదుపు చేయవచ్చును.

(ఎ) గాజు చిమ్నీని ప్రతిరోజూ పరిశుభ్రముగా తుడుస్తూవుండండి. మసిబట్టిన చిమ్నీ, అరకొర్రే సాధారణంగా కావలసిన దానికన్నా పెద్దకొడి కావలసి వస్తుంది.

(బి) సరిసమానంగా వెలిగేటందుకుగాను వత్తిని తరచుగా త్రిప్పుతూవుండండి.

(సి) వత్తిని కాలదానికి యెంత తక్కువగా అట్టేపెట్టదానికి వీలో అంత తక్కువగానే వుంచండి. సౌకర్యమైన అవసరాలకు తంగుళంలో ఎనిమిదవ వంతు వత్తి చాలును.

(డి) లాంతరులో కిరసనాయిలువుండే డబ్బీ భాగానికి ఎప్పుడూ మూత గట్టిగావుండేలా చూడండి లేకుంటే కిరసనాయిలు యెక్కువగా ఆవిరి అవుతుంది.

చమురు పోసేటప్పుడు బయట పడకుండా చూడండి వీటన్నింటినీ మించి

నిజంగా మీకు దీపం అవసరమైతేనే తప్ప లాంతరు వెలిగించకండి.

బర్మా - షెల్

BSGK 48 TG

ఇండియా నౌకాదళమునకు
మోటారు ఇంజనీర్లు
కావలెను

యుద్ధమున్నంత కాలమును, ఆ తరువాత ఒక సంవత్సరమువరకును — సముద్రయానము చేసే మోటారు నౌకలమీద III, IV, V తరగతులకు చెందిన మోటారు ఇంజనీర్లుగా పనిచేయుటకు వెంటనే మనుష్యులు కావలెను.

పెట్రోలు ఇంజనులు అమర్చిన బండ్లుగాని, పడవలుగాని, లేక డిసెల్ ఇంజనులుగాని నడపగలిగి, వాటిని సక్రమ పద్ధతిలో అట్టేపెట్టగల అనుభవముగలవారే దరఖాస్తులు పంపవలెను.

NORTHERN AREA.
Lahore, 22, Davis Road.
Lahore, 30, Davis Road.
Peshawar Cantt., Jamrud Road.
Rawalpindi, 125, Market Road.
Sargodha, No 2, Civil Lines.
Jhelum, Jada Road.
Jullundur, No. 1, Cantonment.
Ambala Cantt. 32, Alexandra Road, Near Butchery.
Karachi Sader, N/1, Fowler Lines.
Campbellpore, Opposite Supply Depot.
Ludhiana, Sheepshank Road.
Quetta, c/o The Administrative, Commandant.
Hyderabad, Bungalow No. 12, Near Bhai Band Club.
Sialkot, Kachery Road, Krishna Lodge, Near Bhad Nala Bridge.

EASTERN AREA.
Lucknow, Hazratganj.
Delhi, No. 1, Lothian Road, Kashmere Gate
Calcutta, 3, May Road, Hastings.
Narayanganj, Tan Bazar Rd.
Patna, Exhibition Road.

SOUTHERN AREA.
Bangalore, Cornwallis Barracks, Trinity Road.
Pudupet, Pudupet Lines.
Madras, Mount Road.
Coimbatore, Trichy Road.
Trichinopoly, Madura Road.
Trivandrum, Bharat Bldg., Railway Station Road
Bezwada, Congress Office Road, Governorpet.

WESTERN AREA.
Poona, Staunton Road.
Bombay, Esplanade, Maidan, Dhobi Talao.
Nagpur, Assembly Rest House.
Ahmedabad, Lal Darwaza, Mirzapur Rd.
Belgaum, Old Telegraph Office, Bungalow No. 39.

పనిలోనికి తీసికొన్న వెంటనే యివ్వబడు జీతాలు

మోటార్ ఇంజనీర్	మాసమునకు ముట్టేరనీసపు జీతము	మాసమునకు యుద్ధ ప్రమాణాల ధనము	మాసమునకు ముట్టే మొత్తము
V తరగతి	రు 62: 8-0	రు. 37.8-0*	రు. 100-0-0
IV ..	.. 93-12-0	.. 56-4-0*	.. 150-0-0
III ..	.. 125-0-0	.. 75-0-0*	.. 200-0-0

వీటిలోబాటు ఆహారము, వసతి, యూనిఫారం దుస్తులు ఉచితము.

*నెలవు మీదను, వైద్యాలయములోను వున్న సమయములో తప్ప సముద్రము మీదగాని, నేల మీదగాని వున్న సమయములన్నిటికిని యిది వర్తించును.

పై గ్రేడ్లను పొందిన రు. 300/-ల జీతమువరకు పొందవచ్చును—యీ అవకాశములన్నియు—యీ పనులకు వచ్చేవారు చూపెడు ఉత్సాహము, అభివృద్ధి—వీటి మీద ఆధారపడియుండును.

పైన ఉదహరించిన రెక్రూటింగ్ ఆఫీసులు వెటికైనను దరఖాస్తులు పంపుడు: లేదా యీ విలాసమునకు పంపవచ్చును.

డైరెక్టర్ ఆఫ్ రిజర్వ్స్ (హెచ్. ఓ.)
నేవీ ఆఫీస్
విఠల్ హౌస్, బొంబాయి

C. P. U—1 TG.

గుంటూరుజిల్లా మహాత్మా బేడ్ మెంటన్ పోటీలందెములు

తెనాలి, మార్చి 19:—

తెనాలితాలూకా పెదపూడిగ్రామంలో శ్రీ శరణు వెంకటరత్నంగారి యాజమాన్యమున శ్రీ చదలవాడ ఉమామహేశ్వరరావు చౌదరిగారి ఆధ్యక్షతను గుంటూరు జిల్లా మహాత్మా బేడ్ మెంటన్ పోటీ పందెములు జరిగినవి.

ఈ క్రిందివిధమున ఫలితములు ప్రకటింపబడెను.

ఫైనల్స్‌లో గెలుపొందిన వారు యం. యు. సి. క్లబ్బు తెనాలి మారిసుపేట. చివరవరకు ఆడి వోడినవారు గుంటూరు టవున్ బేడ్ మెంటన్ క్లబ్బువారు.

డబుల్సులో గెలుపొందినవారు యం. సత్యనారాయణ, యస్. వెంకటేశ్వరరావు గార్లు. తుదివరకు ఆడి వోడినవారు కె. ప్రభాకరరావు, కె సత్యనారాయణగార్లు

సింగిల్సు విన్నర్ శ్రీ జ్యోశ్యుల రామారావుగారు బి.ఏ జిల్లా రూరల్ రిక్రియేషన్ ఆఫీసరు (గుంటూరు) ఓడినవారు జె కోటయ్య.

పైవారందరికి డా॥ చంద్రమౌళి సత్యనారాయణగారు నెండి కప్పులు పతకములు పంచిపెట్టిరి. అల్పాహారవిందు గావింపబడెను. (స్వ. వి.)

నెల్లూరులో ఇంటిసోదా

మార్చి 22:—ఇండియా డిఫెన్సరూల్సు ప్రకారం శ్రీ గట్టుపల్లి యిటిరి పోలీసువారు ఆదిశేషయ్యగారి సోదా చూచిరి. ఏమిన్ని దొరకలేదు. (స్వ. వి.)

ప్రొద్దుటూరులో ఇంటి సోదా

ప్రొద్దుటూరు, మార్చి 23:—

నిన్నటిదినము హాయంతరము 4 గంటలకు ఇచ్చటి పోలీసు సబుయిన్‌స్పెక్టరు కొంతసిబ్బందితో శ్రీ ఆర్. హరిసింగుగారి యిల్లు సోదాచేసిరి. ఆక్షేపణకరమగున వేమియు దొరకలేదు. ఆనిబిసెంటు యుపన్యాస పుస్తకము తీసికొనిపోయి యున్నారు. శ్రీహరిసింగుగారు కాంగ్రెసు వర్కరుగా నుండి కొంతకాలము తాటిపర్తిలో మూలాఖాదీస్టోర్సునందు మానేజరుగ నుండిరి. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర హిందూమహాసభ అధ్యక్షత

బెజవాడ, మార్చి 22:—

ఆంధ్రరాష్ట్ర హిందూమహాసభ సాధారణ సమావేశం నిన్న బెజవాడలో జరిగింది. 1948-44 కు కార్యనిర్వాహకులను సభవారు యెన్నుకొన్నారు.

అధ్యక్షుడు - పంద్రంగి కేశవరావుగారు ముఖ్యకార్యదర్శి - సూర్యనారాయణరావుగారు. (ఒ. వి.)

శ్రీ॥ శ్రీ॥ పట్నం పెద్దపీరాస్వామిగారు

మార్చి 22:— పట్నం పెద్దపీరాస్వామి మైకా మైనరుగారు మలేరియా జ్వరమువలన ఈనెల 19 వ తేదీ చనిపోయిరి. వీరికి 46 సంవత్సరములు వయస్సు ఈనెల 20 వ తేదీన బట్టలవర్తకులు అంగళ్లు మూసిరి. (స్వ. వి.)

అజీర్ణాన్నిపారద్రోలండి!

దిక్కుమాలిన అజీర్ణమును పారనోలి, ఆరోగ్యవంతమగు, మూలాలు దీర్ఘకాలి చేకూర్చులకు బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated Magnesia' బిళ్లలుగాని లేక పొడి పూర్తముగాని మీకు రోజుదుకును. ప్రపంచమంతటను డాక్టర్లు, బైసురేటెడ్ మగ్నీషియా Bisurated Magnesia' నూ వాడుదురు, సిఫార్సుచేయుదురు.
బిళ్లలుగాని, పూర్తముగాని, కిమ్మన్ లందరివద్దను, బ్లాక్లలోను దొరకును.

బైసురేటెడ్ మెగ్నీషియా

S. I. 3

FREE

EARN Rs. 10/- PER DAY. You can easily earn Rs. ten per day without any investment in your spare time. No labour. No secrecy. Thousands have been benefitted. Ask for samples. Full particulars sent FREE.
LONDON C. COMPANY,
P.B. No. 165, (A.P.M.) LAHORE.

అమృత తుల్యమగు

ఎ. పి. యాకుటి

నవయౌవనం, దేదీప్యమానపటుత్వంచేకూర్చు దివ్యౌషధం. రక్తమును పరిశుభ్రపరచును. ధాతుపుష్టి కలిగించును. క్షీణించిన నరములకు పటుత్వము చేకూర్చును వివాహితులకు సంతృప్తి, ఆనందము కలుగజేయు శక్తి వర్ధకము.
తెల సీసా రు. 10/-
మదనమంజరి ఫార్మసీ, 184 చైనాబజారు, మద్రాసు.
బెజవాడ:—శ్రీనివాస్ మెడికల్ స్టోర్సు, పార్కురోడ్.
రాజమండ్రి:—ఈశ్వరదాస్ అండ్ కో, మెయిన్‌రోడ్డు.
పాలకొల్లు:—రాంజీ ప్రేటింగ్ కంపెనీ.
కాకినాడ:—కే. యస్. కోటిగి అండు సన్స్

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) వారి

కుష్టు - సుఖ - చర్మ - బొల్లి

ఔషధములు ఏల ప్రశస్తమైనవో 22 సంవత్సరముల అనుభవమండుటచే. ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్సనిచ్చి, కనకవేలరోగులను ఆరోగ్యవంతులు చేయుటచే.
వివరములకు:—
రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (రయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

కల్ప ఔషధాలు తప్పక గుణమిచ్చును

క్షయ, దగ్గు, అతిమూత్రము, పురాణ వ్యాధులకు బాగా పనిచేయును. పునర్యౌవనము చేకూర్చును.

స్వయంగా చూడండి లేక జాబువ్రాయండి:—
కల్ప పండిట్ ఇ. శ్రీనివాసాచారి,
నాగేశ్వరరావురోడ్డు, త్యాగరాయనగరం, మద్రాసు.



నెరసిన వెంట్రుకలు

రంగులువేసుకోవద్దు. మా సువాసన తైలమాసము వాడండి. నెరసిన మీ తలవెంట్రుకలు నల్లపడి, నుల్లో 60 సంవత్సరాలవరకు నెరయవు. దృష్టి బానుపడుతుంది తలనొప్పి పోతుంది. కొన్ని వెంట్రుకలు మాత్రమే నెరసినచో 2 లు. ఎక్కువగా నెరుస్తే రు 3-8-0 లు దాదా పంతా నెరిసిపోతే రు 5 లు గుణమియ్యనిచో ధరకు రెట్టింపు నాపను.

తెల్ల కుష్టు, బొల్లి.

ఈ ఔషధాన్ని కొలది దినాలు వాడుచరికే, తెల్లకుష్టు, బొల్లి పూర్తిగా నయమౌతవి పందలకొలది వైద్యులకు, కవిరాజులకు, ప్రకటనదారులకు చూపి నిరాశచెందబడులు, ఈ ఔషధాన్ని వాడి పోగొట్టుకొనండి. 15 రోజులకు చరిసోవుముందు రు 2.

నేత్రమాత్రలు

సాయంత్రం ఒక్కమాత్ర వేసుకుంటే చాలు, తీవ్రమైన ఆనందం కలుగుతుంది. కోల్పోయిన పురుషత్వాన్ని చేకూర్చి, నేత్రశక్తిని నిముసాలమీద కలుగజేస్తుంది. ఒక్కమాటు వాడితే, దాని అద్భుతశక్తిని మళ్లీ మరచిపోలేరు. నెల 16 మాత్రలు రు 1.

సంతానప్రతిరోధం

సంతాన నిరోధానికి యీ మందు నెలకు రెండు లేక మూడు రోజులు మాత్రమే వాడవలెను. ఒక సంవత్సరానికి రు. 2 లు. అసలు సంతానం కలుగకుండుటకు, నెల రు 2 లు. ఆరోగ్యాన్ని నెరచును.

Vaidyaraj AKHIL KISHORE RAM
No. 74, P. O. Katrisarai (Gaya).

నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనండు

"వివలైన్ హైరాయిలు" (రిజిష్టర్డు)

వెంట్రుకలకు యింతనెరసినవారలే, అమూలాగ్రంగా నల్లగా మరియినట్లు చేయును. ఇది 10 నిముషములు పైగా డాక్టర్లచే వాడబడి సిఫార్సుచేయబడినది. రంగువేయడం మానెయ్యండి. నేటినుంచే వివలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3/-లు, చిన్నసీసా రు 1/15/- కూడుకిపాలు కాంటి పోస్టేజి ఉచితం.
ఏజంట్లు: — అప్పా అండ్ కో,
286, చైనాబజారు రోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు: — సి. జే. సేత్, 2, బందర్ వీధి, మద్రాసు, న్యూ స్ట్రీట్, తిరుపతి.

సుప్రసిద్ధులగు
శ్రీ మంగిపూడి వేంకటశర్మగారి

మలేరియా

అన్ని చలిజ్వరములకు, 1 మోతాదుతో, ఆపగల క్వయిన్నా కలియని గ్యారంటి మందు. 32 మాత్రలు రు 1/2 శాంపిలు ప్యాకెట్టు అ. 2.

కాఫీరా

కళ్లే, పొడిదగ్గులకు 1 మోతాదుకే పోగొట్టుమందు. 32 మాత్రలు రు 0-14-0 శాంపిలు ప్యాకెట్టు అ 1. అన్నిపాపులలో దొరకును.

మలేరియా కోవర్కస్
— బెజవాడ —

మారెత్ దుర్గ విభేదనము

ట్యూనీసియాలో మిత్రసేనల ఉద్ధతి

లండను, మార్చి 23:—

దక్షిణ ట్యూనీసియాలో మారెత్ దుర్గశ్రేణిని చాలా బలముగా నున్నకోట అష్టమ బ్రిటిషుసైన్యము భేదింపగలుగుట, దుర్గశ్రేణిని చుట్టుముట్టుటకు పనిబూనుట, మారెత్ దుర్గములకు వాయవ్యముగా పోరుచున్న అమెరికను సేనకు మాక్నాసీ వశమగుట, ఎల్ గెట్టారుకు దూర్పున అమెరికను సేనను నిరోధించుటకై జర్మనుల తిరుగుదాడి; ఉత్తర ట్యూనీసియాలో ప్రథమ బ్రిటిషుసైన్యము నెఫ్సాను తిరిగి స్వాధీనపరచుకొనుట, ఇవి నేటి బ్రిటిషు ప్రకటనలలో ముఖ్యమైన అంశములు.

మారెత్ దుర్గములను చుట్టుముట్టు యుత్సము

మారెత్ కోటల పంక్తిని ఉత్తర అగ్రమున అష్టమ బ్రిటిషుసైన్యము ధ్వంసముచేసి దారి చేసికొని ముందుకుపోయెను. ఈ పని చేసిన నేన తర్వాత ఎల్ హామ్మాకు 10 మైళ్లవైపుతిగానున్న ప్రదేశము వరకు వచ్చి అచ్చటి నుండి, దుర్గశ్రేణి చుట్టుకొని ఉత్తరముగా ట్యూనీసియా తూర్పు తీరమున గల గేబ్సువంకకుపోజూచుచున్నది. ఈ విధముగా ఉత్తరమున కోటలచుట్టునున్న స్థలములను ఆక్రమింపదలచుచున్నది

మారెత్‌కు 5 మైళ్ల వాయవ్యమున పోరు కొనసాగెను. జిగ్‌జావు అను నీటిపట్టుగా దాటిన తర్వాత బ్రిటిషువారు కంటకముల వరుసలో ప్రవేశించిరి. ఇచ్చటరక్షణ లిది వరకే ధ్వంసముగావింపబడుటచే వారిపురోగమనమున కెక్కువ ఆటంకముండదు కాని కందకములలోనున్న శత్రుసైనికులవల్ల కొప్ప ప్రతిఘటన మేర్పడెను. ఇచ్చట ఇంకను యుద్ధము సాంతముకాలేదు. నిన్న మధ్యాహ్నమువరకు సుమారు 1700 మంది శత్రుసైనికులు బైదీలుగా చిక్కిరి.

ఇటాలియనులు లేరు

మారెత్ ప్రాంతమున సాగుచున్న ఈ భీషణయుద్ధములో ఇటాలియను లున్నట్లు లేదు. అచ్చట జర్మనులే యావత్తు భారమును తమ నెత్తిమీద వేసికొన్నట్లున్నది. జర్మను నష్టము నెల్లడించిన బ్రిటిషు ప్రకటనలో ఇటాలియను నష్టమును గురించి ఏమియు లేకపోవుట కిదే కారణమై యుండును.

బ్రిటిషువారి ప్రాంతమున ఏ ఏ స్థలములను గైకొనదలచిరో అవి అతిశీఘ్రముగా వారి స్వాధీనమునకు వచ్చుచున్నవని అజ్జియర్సు రేడియో ప్రకటించినది. జర్మనులు తమ రక్షణలచుట్టు నాటిన మందుగుండుల వరుస వారికి రక్షణయొసగలేదు.

ఎల్ హామ్మామండి సముద్రతీరమున గల గేబ్సు 20 మైళ్లదూరము మాత్రమే.

అమెరికను సేన-మెక్నాసీ ఆక్రమణము

మారెత్ దుర్గములకు వాయవ్యమున జఫ్సానుండి బయలుదేరిన ఒక అమెరికను సేన మెక్నాసీని వశపరచుకొన్నది. ఉత్తరమున స్ఫాక్సునుండి దక్షిణమున గేబ్సువరకు తూర్పు కోస్తామీదుగా వచ్చు రైలు మార్గమున మాక్నాసీ పట్టణము కలదు. కాబట్టి యీ మాక్నాసీనుండి గేబ్సువంకకు అమెరికనులు రైలుమార్గముమీదుగా త్రోసికొని వచ్చుటకు వీలుకలదు. అష్టమ బ్రిటిషు సైన్యము కూడ గేబ్సును చేరుకొనుటకే పాటుపడుచున్నది. కాబట్టి గేబ్సుపట్టణము ప్రాముఖ్యమువహించగలదు.

మెక్నాసీనుండి దక్షిణముగా గేబ్సుకే కాక సూటిగా 40 మైళ్లు తూర్పుగా కోస్తాను అందుకొనుటకు కూడ అవకాశమేర్పడును. మెక్నాసీకిని కోస్తాకును మధ్యగల ప్రదేశము అమెరికనుల వశమైనచో మారెత్ కోటల ప్రదేశమున గల శత్రుసేన ఉత్తర ట్యూనీసియాకు పారిపోవలెను. మెక్నాసీకి 8 మైళ్ల దూరమున ఒక కొండను శత్రువు విడిచి పారిపోయెను.

ఎల్ గెట్టారువద్ద జర్మనులతిరుగుదాడి

జఫ్సానుండి ఆగ్నేయముగా ఎల్ గెట్టారును దాటిన అమెరికనుసేనకు టాంకుబల సహాయముగల గొప్ప జర్మనుసేన అడ్డపడెను. అమెరికనులు చలించలేదు. కాని పోరు ఘోరముగా సాగుచున్నది. ఇంతవరకు అమెరికనులే పైచేయిగా నున్నారు.

స్ఫాక్సువంకకు ఫ్రెంచి పురోగమనం

జఫ్సానుండి ఫ్రెంచిసేన స్ఫాక్సువంకకు బయలుదేరెను.

హిట్లరు కఠినమగు ఉత్తరువు

ట్యూనీసియాలో తనసేనానులకు రామెలు అర్మింగార్లను వారిసేనలను ప్రాణములైనను ఒడ్డవలెనుగాని వెనుకకు రాకూడదని హిట్లరు కఠినముగా ఆజ్ఞాపించినట్లు మొరాక్కో రేడియో బయటపెట్టెను. హిట్లరు రషియాకు పోయి అచ్చటి యుద్ధమును స్వయముగా పరిశీలించును.

ఉత్తరట్యూనీసియా

ఉత్తర ట్యూనీసియాలో అర్మింగారి జర్మను సైనికదళములను వెనుకకు నెట్టి జెబల్ అబాయిదుకు 2 మైళ్ల వాయవ్యమున గల నెఫ్సాను బ్రిటిషువారు పట్టుకొనిరి. జెబెల్ అబాయిదుపై జర్మనులు దాడి సలుపుదురను భయము ఇందువల్ల తీరిపోయెను.

శత్రు ప్రకటన

దక్షిణట్యూనీసియాలో యుద్ధమునూపైన సంగతిని జర్మను ఇటాలియను ప్రకటనలు దాచలేదు.

విమానదాడులు

ప్రాయికముగా దాడులుసాగించు మిత్రమండలి విమానములిప్పుడు 24 గంటలును అదేపనిమీద నున్నవి. మారెత్ దుర్గములు వాటి ప్రధానలక్ష్యములు. వెన్నెల వలుగు బాంబులు వేయుటకు చాలా అనుకూలమగు పరిస్థితి కల్పించెను. స్ఫాక్సుదగ్గర శత్రు విమానాశ్రయము, హామ్మాకు దక్షిణమునగల శత్రుటాంకుదళములు, మెజ్జా నా విమానాశ్రయము, సిసిలీలో పాలెర్మోశ్రేవు, సిసిలీ ట్యూనీసియాల మధ్య శత్రునావలు దెబ్బతిన్నవి. సిసిలీ ట్యూనీసియాలమధ్య సైనికులుగల జర్మనునావకు ఒక సప్లయినావకు వాటికి తోడుగానున్న ఒక యుద్ధనావకు బాంబుదెబ్బలు తప్పలేదు. ఎనిమిది జర్మను విమానములు కూలినవి.

చైనాయుద్ధం:

క్వాంటంగు కోస్తాయుద్ధం

జపాను యుద్ధనావకు ఫిరంగిదెబ్బ

చుంకింగు, మార్చి 23:—

దక్షిణచైనాలోని క్వాంటంగు కోస్తావద్దనున్న చైనావారి ఫిరంగులు ఒక గంటసేపు జపానువారి నావలపై మార్చి 7 వ తేదీన కాల్చబడెను. జపానునావలు కూడా తిరిగి ఫిరంగులను కాల్చెను. ఒక జపానుయుద్ధనావకు బాగా దెబ్బ తగిలి విశేషంగా నష్టపడెను.

కిస్కావై విమానదాడి

గస్మాటా విమానాశ్రయంమీద టన్ను బాంబులు

వాషింగటను, మార్చి 23:—

అలూషియను దీవులలో జపానువారి ఆక్రమణలోనున్న కిస్కాదీవిపై అమెరికను విమానాలు ఆదివారంనాడు బాంబులు వేసెను. పెద్దమంటలు లేచెను.

గస్మాటావై బాంబులు

లండను, మార్చి 23:—

న్యూగ్రిటను దీవిలోని గస్మాటా విమానాశ్రయం జపానువారి ఆక్రమణలోఉంది. ఇచటినుండియే జపానువిమానాలు న్యూగినీమీదకు దాడి నడపుచున్నవి. న్యూబ్రిటనునుంచి న్యూగినీదీవికి వచ్చెడి జపాను నావలకు వెంటఅంగరక్షగా తిరిగెడి జపాను విమానాలు గస్మాటా విమానాశ్రయమునుండియే పెట్రోలు ఎక్కించుకొని పోవుచుండెను. అందువల్ల యీ గస్మాటా విమానాశ్రయంమీద అమెరికను విమానాలు సుమారొక టన్ను బరువుగల బాంబులను పెక్కింటిని వేసెను. గస్మాటా విమానాశ్రయం జపానీయు విమానాలకు పనికిరాకుండా పాడుచేయబడెను.

ఫ్రెంచి కోస్తావై విమానదాడి

జర్మను జలాంతర్గాముల నౌకాశ్రయంమీద బాంబులు

లండన్, మార్చి 23:—

ఫ్రెంచి కోస్తాలో సెయింటు నాజేరీవద్ద జర్మను జలాంతర్గాముల నౌకాశ్రయంకలదు. దానిమీద బ్రిటిషు విమానాలు గతరాత్రి బాంబులను వేసెను. ఒక బ్రిటిషువిమానం కన్పించుటలేదు.

ఫ్రాన్సులోని బ్రిటనీ పరగణాలో కొన్ని రైల్వే భవనములమీద బాంబులు వేయబడెను. అచటి నాంటెసు అనే పట్టణం వద్ద రైలు ఇంజనులను తయారుచేసే సెయింటు జోసెఫ్ రైలు ఇంజను కర్మాగారములు కలవు. ఆకర్మాగారంమీద బాంబులు వేయబడెను.

వాతావరణం ప్రతికూలంగా ఉండెను. పొగ మంచు దట్టంగా ఆవరించి ముందు చూపు కన్పించకుండా ఉండెను. అయినను పూటిగా గురిచూచి విమానాలు బాంబులు వేసెను.

నేపిల్సువై మిత్రవిమాన దాడి

లండను, మార్చి 23:—

మార్చి 21 తేదీరాత్రి బ్రిటిషువిమానాలు తిరిగి వరుసగా రెండవరోజు రాత్రి ఇటలీలోని నేపిల్సురేవుపై బాంబులు వేసెను. నిన్న సాయంకాలం అమెరికను విమానాలు నేపిల్సుపై బాంబులు వేసెను. చాలా భవనములున్నూ, రైళ్ళవడిపోయున్నూ కిరసనాయలు కాల్చాశాలలున్నూ నాశనమైనవి. కిరసనాయిలు కొలీలు తగులబడి పెద్ద మంటలు లేచెను. మిత్రవిమానాలు భద్రంగా మరలివచ్చెను.

నగరంలో కోతుల బాధ

విద్యపన్ను విషయమై గవర్నరువద్దకు రాయబారం

మదరాసు, మార్చి 23:—

మదరాసు కార్పొరేషను నిన్న సాయంకాలము జరిగినపుడు ముందుగ ఈ త్తరభాగమునందు కుప్పసనివారు సమ్మెకట్టిన విషయము చర్చింపబడెను. ఈ విషయమై కమిషనరు మాట్లాడుచు కుప్పసనివారికి తగిన నాయకత్వములేక యిష్టము వచ్చినట్లు జీతాల హెచ్చింపు కోరుచున్నారనియు, ఉత్తరభాగ రూ 4 నుండి 6 వరకున్న అలవెన్సు 7 నుండి 10½ వరకు పెంచమని కోరుచున్నారనియు, యీ ప్రకారము వాగ్దానిచేసి యివ్వబడినదనియు, నేడే సమ్మెప్రారంభమయినందున యింకా ఎట్లు జరుగునో గమనించి తరువాత వివరములు చెప్పగలననియు నుడివిరి.

కీల్వారులో నీటిసరఫరా పంపింగుస్టేషను నందు మూడు ఇంజనులు పూర్తిగ బాగు చేయించాలని కమిషనరు సూచింపగ స్థాయి సంఘంవారు ఒకటిముందు మరమ్మతు చేయించుటకు తీర్మానించిరి. ఆరొక్కటి చెడితే నగరానికి నీరులేకుండాపోవునని కమిషనరనెను. పభవారు స్థాయిసంఘం శిఫార్సునే అంగీకరించిరి.

కోతుల బాధ

నగరంలో ఒకజట్టు కోతులు ఎక్కడనుండియోవచ్చి రేట్లుపేయుల ఆస్తులను పాడుచేయుచున్నవని యీ బాధ నివారించవలెనని ఎస్. రాజగోపాలను, కోదండరామ మదల్యారుగారు వ్రాసినలేఖ ననుసరించి కమిషనరు మాట్లాడుచు, చట్టంప్రకారం పందులు, కుక్కలు చికాకు చేస్తుంటే తొలగించుటకు అధికారంకలదే కాని కోతులగూర్చి లేదనియు, అయినను కురవలనువారిని నియమించి కోతులను పట్టుకొనుటకు ప్రయత్నించుచున్నామనియు, వారికి బహుమానములివ్వవలసి యుండుననియు చెప్పిరి.

"సభామందిరంలో కూడ అటువంటి న్యూసెన్సుఉందా?" అని సంగల్వరాయనుగారు అడిగిరి. (నవ్వు) నాలుగైదేండ్ల క్రిందట ఒకసారి యిట్లు కోతులువచ్చి న్యూసెన్సు చేయగా పట్టించితిమి కాని చంపలేదని రంగయ్య నాయుడుగారు తెలిపిరి.

జనరలు బడ్జటు తిరిగి పన్నుల ఆర్థిక స్థాయిసంఘం విచారణకుపంపి సవరణలు 29 వ తేదీన చర్చించాలని అంగీకరించబడెను.

ప్రాథమికవిద్య బడ్జటు

ప్రాథమిక విద్యాబడ్జటునుగూర్చి అబ్దులు హమీదుఖానుగారు యీ దినపు తీర్మానం ప్రతిపాదించిరి. "ఈ సభవారు ప్రస్తుత ఆర్థికదుస్థితియందు పన్నులు ఎక్కువ చేయరాదని ఏకగ్రీవంగా తీర్మానించినను, ప్రభుత్వంవారు విద్యాపన్ను నూటికి 8 నుండి 12 వరకు పెంచవలెనని ఉత్తరువు చేయుటకు యీ సభవారు నిర్బంధపోతూ ప్రభుత్వంవారు యీవిషయం తిరిగి ఆలోచించవలెనని కోరుచు, సహేతుకమగు నిర్ణయం కుదురుటకై యీ దినపుశాసనసభ్యులు గవర్నరు పద్దకు రాయబారం వెడలవలెనని సభవారు తీర్మానించుచున్నారు. మేయరు కె. వెంకటస్వామినాయుడు, మహమ్మదు ఇబ్రహీం, ఆర్. డబ్ల్యు. తియబాల్డు, వి. చక్రయ్యచెట్టి, సి పార్థసారథి నాయకరు, ఎం. దామోదరంనాయుడు, టి కోదండరామ మదల్యారు, హమీదుఖానులు."

ప్రాథమిక విద్యాబాధ్యత ప్రభుత్వంవారు వహించవలసి యుండగా, కార్పొరేషను వహించుచున్నదనియు, అందుకు ప్రతిఫలంగా ప్రభుత్వంవారు తప్పలేంచుచున్నారేగాని, కార్పొరేషను వాదం విసైవ వినకుండ ఎక్సు పార్టీ ఉత్తరువులు చేయుచున్నారనియు, అజ్జీవజరుల ప్రభుత్వం యింతకన్న దౌర్జన్యంగా ప్రవర్తించుట మంచిదనియు హమీదు ఖానుగారు తెలిపిరి.

ఏదో విధముగ నిర్ణయం కుదురేవరకు కమిషనరుగారు పన్ను వసూలు యేర్పాటు చేయరాదని చంగల్వరాయనుగారు సవరణ ప్రతిపాదింపగ, అంగీకరించబడెను.

గోపతి నారాయణస్వామి చెట్టిగారు ఉపాధ్యాయులను తగ్గించుట మంచిదనిరి. మరికొందరు మాట్లాడి నాపక తీర్మానం అంగీకరించబడెను.

అండర్సను వీధిలో ధాన్యము వర్తకుని సమస్తాంశ దావూదుహుస్సేను, ఇస్మాయిలు అను యిరువురు 150 బస్తాల గోధుమలను లెక్కలు ఉంచకుండా విక్రయించినందుకు రూ 200, రూ 25 జరిమానా విధించబడిరి.

ఉచితము

నెలకు రు 775 లు గణించుకొనండి

మీరు నెలకు రు 775 లు సంపాదించుకోవాలంటే మా రియల్ ఫ్రెంచి గోల్డు ఏజన్సీ తీసుకొనండి. 6 తులాల ఫ్రెంచి గోల్డు, ఒక జత ఫౌన్టేన్ గాజులు, ఒక జత చెవి పోగులు త్రోతరకం ఉంగరాలు రెండు, శాంపిల్సు పంపబడును. ఉచితం: అధిరణాలపూర్తి క్యాటలాగు, ఏజన్సీమరతులు, ఉచితం. (2-85)

ALLIED TRADERS
P. B. 261, Lahore.

విలాసవటి (నిగ్రహశక్తి)

వృద్ధాప్యంవల్లగాని, దురలవాట్లవల్లగాని, యింకేకారణంవల్లగాని నిగ్రహశక్తిని కోల్పోయినవారికి ఇది పనిచేయును. 30 మాత్రల డబ్బీ రూ. 1—8—0.

ఆతంకనిగ్రహ ఫార్మసీ, 26, బ్రాడ్వే, మద్రాసు.

ఏజంటులు:— [illegible] మెడికల్ స్టోర్సు, బెజవాడ.
[illegible], వేంకటరామా [illegible], గడియారం రిపేరరు, కాకినాడ.

బొంబాయి

మార్కెట్లు చెయదలచినను, వృత్తి, పెండిబంగారము, అపరాలు, నూలు మొదలగు వాటి వ్యాపారాలను మాకు సంపదచ్చును. నిర్దుష్టమయిసలహాలకొరకు, మీ పద్దు ఛేదరకు, ఈ దినన సంస్థలో మా సభ్యత్వమే గ్యారంటీగా నుండెగలదు. మరకులను, మార్కెట్లు గిట్టు ధరలు శాంపిలు కొరకిరాసుకొనుడు.

R. BANKEYLAL & Co.,
37, Marwari Bazar, BOMBAY.

ఈ కంపెనీలలో మేము సభ్యులము:—
ది తూర్పిండియా కాటన్ అసోసియేషన్ లిమిటెడ్.
ది మార్వారి ఛేంబర్ ఆఫ్ కామర్సు లిమిటెడ్.
ది బొంబాయి బులియన్ ఎక్స్ఛేంజి లిమిటెడ్.
ది బొంబాయి గ్రైన్ అండ్ సీడ్ అసోసియేషన్ లిమిటెడ్.

వసంతకుసుమాకరం

మధుమేహము (DIABETES). అతిమూత్రము, రాచకురుపులు, శుక్లనష్టము మొదలగు వ్యాధులకు ప్రసిద్ధికెక్కిన రాజౌషధము.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలూరు, అనుమాలపోర్టు, తూర్పుగోదావరి.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.

కేటలాగు ఉచితము.

శ్రేష్ఠమైన వజ్రములు — స్వచ్ఛమైన వెండిసామానులు

వసుమర్తి కన్నయ్యశెట్టి & సన్

218 చైనా. బజారు రోడ్, మదరాసు.

మీ నరాలకు మంచి రకం సిగరెట్టు అవసరం—అందుకని—యెప్పుడూ

పాసింగ్ షో

కొల్చండి

బంగారంవంటి రంగు, బంగారంవంటి సరుకు

పాసింగ్ షో సిగరెట్లు నాణ్యంలో సరైనదంత పొగాకుపరిమాణంవరకు చేయులక్షణము—అందుచేతనే వాటిపొగ మీ కంఠంలో పోయి గొప్పనుంది. అవి మీ నరాలను నిశ్చలపర్చి, మీరు యెక్కువ ఉత్సాహంగా పనిచేయునట్లు సాయపడును. ఇవ్వాళ్టి పాసింగ్ షోను మారండి.

2½ అణాలకు పది

PSC/77

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.